teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 343 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 16 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## శ్రీరామ నవమికి జంట నగరాల్లో వైన్ షాప్స్ బంద్

ఆదేశాలు జారీ చేసిన హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): సాధారణంగా ఏదైనా పండుగల సందర్భంలో వైన్ షాపులు బంద్ చేయడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా జంట నగరాల్లో వైన్ షాప్స్ మూసి వేయాలని హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఈనెల 17న ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ

మిగతా 2 లో



## రైతుభరోసా, రుణమాఫీ విధివిధానాలపై కసరత్తు ముమ్మరం

పంట రుణాలు రికవరీలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

పరపతి సంఘాలకు, బ్యాంకులను కోరిన వ్యవసాయ శాఖ మంత్రి

ధాన్యానికి గిట్టుబాటు ధరకు అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కీలక ప్రకటన చేశారు. రైతుభరోసా, పంటలభీమా, రుణమాఫీ పథకం విధివిధానాలపై ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసినట్లు

మిగతా 2 లో

## ఈనెల 17న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు బంద్

శ్రీరామనవమికి సెలవు దినంగా ప్రకటించిన తెలంగాణ సర్కార్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ఈనెల 17న ప్రభుత్వ కార్యాలయాలే కాదు, విద్యాసంస్థలు పూర్తిగా బంద్ ప్రకటించింది ప్రభుత్వం. శ్రీరాముడి జయంతిని పురస్కరించుకుని

మిగతా 2 లో

# వద్దు బాబోయ్



# వరంగల్ టికెట్



## వరంగల్‌లో బీఆర్ఎస్ గెలవదని సందేహమేనా..?



ప్రజల పల్స్ పసిగట్టే పార్టీ మార్చారా..?

త్రిముక పోరులులో నిలిచేది ఒకే పార్టీ వలుస నేతలు

అయోమయంలో అసంతృప్తితో సిట్టింగులను ఓడగొట్టిన జనాలు







వరంగల్ ఎంపి స్థానానికి సంబంధించి బీఆర్ఎస్ పార్టీలో గందరగోళంలో కొనసాగుతూ చివరికి అభ్యర్థి పేరు ఖరారు అయింది. ఇన్నిరోజులు ఉత్కంఠ కలిగించిన వరంగల్ లోక్ సభ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ కూడా అభ్యర్థిని ఖరారు చేసింది. చివరకు హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ కు టికెట్ కేటాయించింది బీఆర్ఎస్. దీంతో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కాగా పార్టీలు వేరైనా అభ్యర్థులంతా ఒకే పార్టీకి చెందిన వారనే చర్చ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో జోరుగా జరుగుతోంది.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు నిన్నమొన్నటి వరకు ఒకే పార్టీలో కలిసి పని చేసిన వాళ్లుకాగా ఇప్పుడు ముగ్గురు ప్రత్యర్థులుగా మారి పోటీలో నిలవడం చర్చనీయాంశమైంది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ కాగా ఇక్కడ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న కడియం కావ్య బీఆర్ఎస్ మూలాలున్న నాయకురాలే కావడం గమనార్హం. ఆమె తండ్రి కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత తన రాజకీయ వారసురాలిగా తన రెండో కూతురైన కడియం కావ్యను పార్లమెంట్ బరిలో

మిగతా 2 లో

## కేజ్రీవాల్ కు సత్వర ఉపశమనానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరన

ఈడీకి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు



.. వివరాలు 2లో

## కేసీఆర్‌తో తాటికొండ రాజయ్య భేటీ

నిరాశ పడ్డ రాజయ్యకు కేసీఆర్ కీలక బాధ్యతలు

ఎంపీ అభ్యర్థి సుధీర్ ను గెలిపించే బాధ్యతలు అప్పజెప్పిన కేసీఆర్

చివరకు రాజయ్యకు మిగిలింది నిరాశే



హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): జనగామ బీఆర్ఎస్ కేడర్ లో కేసీఆర్ సాక్షిగా కీలక మార్పులు జరిగాయి. ఎంపీ టికెట్ రాలేదని నిరాశ పడ్డ మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు కేసీఆర్ కీలక బాధ్యతలు అప్పగించారు. రాజయ్యకు స్టేషన్ ఘనపూర్ బాధ్యతలు అప్పగించారు. ఆదివారం సాయంత్రం తర్వాత

మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై కోర్ట్ సీరియస్

జర్నలిస్టులతో మాట్లాడటంపై తీవ్రంగా స్పందించిన కోర్టు

సీబీఐ కస్టడీ ముగియటంతో జ్యుడిషీయల్ రిమాండ్ పొడిగింపు

ఫేక్ భూమికి చెందిన 14కోట్ల సంగతి తేలలేదు : సీబీఐ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఏదీ కలిసి రావటం లేదు. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి ఇప్పటికే నెల గడుస్తున్నా ఇప్పట్లో బెయిల్ వచ్చే పరిస్థితులు కనిపించటం లేదు. ఈడీకి తోడు సీబీఐ

మిగతా 2 లో



## కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడేందుకు బీఆర్ఎస్‌లో చేరా..

బీఎస్పీకి రాజీనామా చేయడంపై స్పందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

అధికారం దాహం కోసం బీఆర్ఎస్‌లో చేరలేదు

దళిత బహునులను మోసం చేయను

ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): బహుజన సమాజ్‌వాదీ పార్టీకి రాజీనామా చేయడంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఆదివారం ఓ ప్రైవేట్ టీవీ ఛానెల్‌తో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు మాయవతి ముందు ఒకే చెప్పారు. ఆ తర్వాత అలయెన్స్ వద్దన్నారు. ఒకసారి పొత్తు ఖరారైన తర్వాత వద్దు అనడం నచ్చక అందుకే బీఎస్పీకి గుడ్ బై చెప్పానని

మిగతా 2 లో



## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలకు అధికారుల కసరత్తు

ఏప్రిల్ 10న జవాబు పత్రాల మూల్యాంకన పక్రియ పూర్తి

ఏప్రిల్ 21 నాటికి కంప్యూటరీకరన పూర్తికి అధికారుల ప్రయత్నం

.. వివరాలు 2లో

## రైతుభరోసా, రుణమాఫీ విధివిధానాలపై కసరత్తు ముమ్మరం

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం రైతు భరోసా, పంటల భీమా అమలు చేయడానికి అవసరమైన నిధుల గురించి ఉప ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో తుమ్మల చర్చించారు. పంట రుణాలు రికవరీ కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దని పరపతి సంఘాలకు, బ్యాంకులను మంత్రి కోరారు. వచ్చే వానాకాలనికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డులకు తీసుకువచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందేవిధంగా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పండ్ల పక్వానికి కార్బైడ్ ప్రయోగించే వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం మార్క్ ఫెడ్ ద్వారా అన్ని రకాల పంటలు (మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, శనగ, జొన్న) కొనుగోలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఈనెల 17న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు బంద్

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ ప్రభుత్వం శ్రీరామనవమికి సెలవు ప్రకటించింది. కాగా.. అధికారిక క్యాలెండర్ ప్రకారం, ప్రభుత్వం ఏప్రిల్ 17 (బుధవారం) సెలవు దినంగా ప్రకటించింది. భాగ్యనగరంలో శ్రీరామనవమి శోభాయాత్రకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ నాయకత్వం వహిస్తున్నట్లు ఓ వీడియో ద్వారా పోస్ట్ చేసి ప్రకటించిన విషయం తెలిసిందే.. హైదరాబాద్ ధూల్ పేట నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్రకు రాజాసింగ్ నాయకత్వం వహిస్తారు. తాజాగా రాజాసింగ్ రాముని శోభయాత్ర కోసం సమావేశం ఏర్పాటు చేశారు. నగరంలోని ధూల్ పేటలోని ఆకాశపురి హనుమాన్ దేవాలయం నుంచి భారీ ఊరేగింపును విజయవంతం చేసేందుకు స్వచ్ఛంద సభను ఏర్పాటు చేసినట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ రోజు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా విద్యాసంస్థలు కూడా పూర్తిగా బంద్ కానున్నాయి. మరోవైపు శ్రీరామ నవమి శోభాయాత్రను పురస్కరించుకుని నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. కానీ రాజాసింగ్ యాత్ర సందర్భంగా ఆ మార్గాల్లో పోలీసులు అప్రమత్తం కానున్నారు. కాని ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పక్షం తొమ్మిదవ రోజున శ్రీరామనవమి జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న శ్రీరామనవమి జరుపుకోనున్నారు. హిందూ విశ్వాసాల ప్రకారం రాముడు ఈ పవిత్రమైన రోజున జన్మించాడని వారి నమ్మకం కాబట్టి.. దేశం మొత్తం శ్రీరామనవమిని ఘనంగా జరుపుకుంటుంది. దాదాపు 500 ఏళ్ల తర్వాత శ్రీరాముడు తన జన్మస్థలానికి తిరిగి రావడంతో అయోధ్యలో జరగనున్న ఉత్సవాలకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే.. ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 50 లక్షల మంది భక్తులు అయోధ్యకు చేరుకుని శ్రీరామ జన్మభూమి మందిరంలో శ్రీరాముని దర్శనం చేసుకుంటారని అంచనా వేస్తున్నారు. ఈనేపథ్యంలో అయోధ్య ట్రస్టు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై కోర్ట్ సీరియస్

**మొదటి పేజీ తరువాయి**

కేసులు పెట్టడం, రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు పేర్కొంటున్నాయి. అయితే, విచారణ తర్వాత కవితను కోర్టు ముందు ప్రవేశపెడుతున్న సమయాల్లో ఆవిడ అక్కడున్న జర్నలిస్టులతో మాట్లాడటంపై కోర్టు తీవ్రంగా స్పందించింది. కోర్టుకు వస్తున్న ప్రతిసారి కవిత విచారణ సంస్థలపై కామెంట్ చేస్తుండటంతో స్పెషల్ కోర్టు న్యాయమూర్తి కవితకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటివి పునరావృతం కాకూడదని స్పష్టం చేశారు. సోమవారం సీబీఐ కస్టడీ ముగిసిన తర్వాత కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో కవిత సీబీఐపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని బీజేపీ కస్టడీ అని, బయట బీజేపీ చెప్పిందే లోపల సీబీఐ అడుతుందని గత రెండు సంవత్సరాలు ఇదే నడుస్తోందంటూ కవిత కామెంట్ చేశారు. ఈడీ కేసులోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. దీనిపై దర్యాప్తు సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేయటంతో కోర్టు స్పందించింది. తాజాగా సీబీఐ కస్టడీ ముగియటంతో కవితకు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ ను పొడిగించింది. అయితే, తమ మూడు రోజుల కస్టడీలో కవిత విచారణకు సహకరించలేదని, శరత్ చంద్రారెడ్డి ఇచ్చిన ఫేక్ భూమి రిజిస్ట్రేషన్ కు చెందిన 14కోట్ల సంగతి తేలలేదని సీబీఐ పేర్కొంది. అంతేకాదు ఈ కేసులో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్, కొన్ని పత్రాలను పరిశీలించి, విచారించాల్సి ఉన్నందున కవితకు బెయిల్ వస్తే విచారణను ప్రభావితం చేస్తారని, సాక్ష్యులను బెదిరించే ప్రమాదం ఉందని సీబీఐ కోర్టుకు తెలిపింది.

## కేసీఆర్ తో భేటీ ఐన తాటికొండ రాజయ్య

**మొదటి పేజీ తరువాయి**

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు తాటికొండ రాజయ్య. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని స్టేషన్ ఘనపూర్ బాధ్యతలు అప్పజెప్పారు కేసీఆర్. ఇటీవల తనకు కేసీఆర్ వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తారని ఆశగా ఫామ్ హౌస్ వెళ్లిన రాజయ్యకు నిరాశే మిగిలింది. ఎంపీ టికెట్ రాజయ్యకు ఇవ్వలేదు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ తాటికొండ రాజయ్యను పక్కకు పెట్టి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే టికెట్ ను కడియం శ్రీహరికి ఇచ్చారు కేసీఆర్. దీంతో భంగపడ్డ తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ లో చేరేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఆయన కలిశారు. అందరు ఆయన కాంగ్రెస్ లో చేరుతారని అనుకున్నారు. కానీ తనకు రాజకీయంగా భద్ర శత్రువుగా ఉన్న కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరడంతో యూ టర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. కడియం బీఆర్ఎస్ కు రాజీనామా చేయడంతో కేటీఆర్ తిరిగి బీఆర్ఎస్ లోకి రావాలని రాజయ్యను ఆహ్వానించారు. కాగా కేటీఆర్ హామీ కేసీఆర్ పిలుపు మేరకు జరిగిన మీటింగ్ లో పాల్గొన్నారు. ఎంపీ టికెట్ వస్తుందని అనుకున్న రాజయ్యకు చివరికి నిరాశే మిగిలింది.

## కేజ్రీవాల్ కు సత్వర ఉపశమనానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరన

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన అరెస్టును సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తో సుప్రీంకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. అయితే మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎంకు సత్వర ఉపశమనం కల్పించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ నెల 24లోగా సమాధానం ఇవ్వాలంటూ ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈడీ సమాధానంపై ఏప్రిల్ 27 వరకు రిజాయిన్డెర్ దాఖలు చేయాలని కేజ్రీవాల్‌కు తరఫు న్యాయవాదిని ఆదేశించింది. తదుపరి విచారణ ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపంకర్ దత్త ధర్మాసనం విచారణ జరిపింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. కేసు తదుపరి విచారణను వేగవంతం చేయాలని కోరారు. అయితే ఈ నెల 29లోపు విచారణ జరపలేమని కోర్టు తెలిపింది. ఈ నెల 19న విచారణకు జాబితా చేయాలని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది కోరగా.. ధర్మాసనం ఇందుకు నిరాకరిస్తూ 29న విచారణకు జాబితా చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో ఈడీ అరెస్ట్ చట్ట బద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగిందని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏప్రిల్ 10న సుప్రీంకోర్టును కేజ్రీవాల్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే ఉపశమనం కల్పించేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం పాలసీ కేసులో మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు.

## శ్రీరామ నవమికి జంట నగరాల్లో వైన్ షాప్స్ బంద్

**మొదటి పేజీ తరువాయి**


ఉదయం 6 గంటల వరకు వైన్, కల్లు, దుకాణాలు, రెస్టారెంట్లలోని బార్లు సైతం బంద్ చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో శాంతి భద్రతల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్టు సమాచారం. వేసవి కాలం కావడంతో మందు బాబు ఈనెల 16 వైన్ షాపుల ముందు బారులు తీరే అవకాశముంది.

## కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడేందుకు బీఆర్ఎస్‌లో చేరా..

**మొదటి పేజీ తరువాయి**

స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రాజ్యాంగాన్ని హరిస్తున్నాయని అందుకే ఆ రెండు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడేందుకు బీఆర్ఎస్‌లో చేరానని క్లారిటీ ఇచ్చారు. అధికారం దాహం కోసం బీఆర్ఎస్‌లో చేరలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు దళిత బహుజన వ్యతిరేక పార్టీలేనని విమర్శించారు. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు దళిత బహునులను మోసం చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు టీఎస్పీఎస్సీ చైర్మన్ పదవి ఆఫర్ చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఉంటే నిరుద్యోగులకు ఏమి చేయలేననే ఆ ఆఫర్ తిరస్కరించానని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని నిస్సాహయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# వద్దు బాబోయ్ వరంగల్ టికెట్




**మొదటి పేజీ తరువాయి**

నిలిపేందుకు చాలా కష్టపడ్డారు. మొదట బీఆర్ఎస్ నుంచి టికెట్ సంపాదించడానికి నానా రకాలుగా ప్రయత్నాలు చేశారు. అరూరి రమేశ్, పసునూరి దయాకర్, డాక్టర్ తాటికొండ రాజయ్య లాంటి పోటీ పడుతున్నా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఒప్పించి మరీ వరంగల్ ఎంపీ టికెట్ తన కూతురుకు ఇప్పించుకున్నారు. కానీ పార్టీ టికెట్ కేటాయించిన 15 రోజుల్లోనే కడియం శ్రీహరి, కూతురు కడియం కావ్య ఇద్దరూ నిర్ణయం మార్చుకున్నారు. పార్టీ పరిస్థితుల దృష్ట్యా తాము పోటీ నుంచి తప్పుకుంటున్నామని మార్చి 28న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు లేఖ రాసి, మీడియాకు విడుదల చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ అగ్రనేతలను కలవడం, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇతర నేతలు కడియంను సంప్రదించడం, చివరకు మార్చి 31న కడియం శ్రీహరి, కావ్య ఇద్దరూ హస్తం పార్టీ కండువా కప్పుకోవడం చకచకా జరిగిపోయాయి. పార్టీలో చేరిన మరునాడే కాంగ్రెస్ అధిష్ఠానం కడియం కావ్యకు ఎంపీ టికెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లిన కడియం కావ్య కాంగ్రెస్ టికెట్ దక్కించుకుని ఎంపీ బరిలో నిలవడం గమనార్హం. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎంపీ టికెట్ ఆశించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి కూడా అదే విషయాన్ని తీసుకెళ్లారు. ఇక టికెట్ కన్ఫామ్ చేసే తరుణంలోనే ఆయన ఎంపీ బరిలో నిలిచేందుకు నిరాసక్తత చూపించారు. దీంతో పార్టీ ప్రత్యామ్నాయం ఆలోచనలు చేసి, కడియం కావ్యకు టికెట్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అరూరి రమేశ్ ఎంపీ టికెట్ వద్దని చెప్పడంతో ఆయన పార్టీ మారుతున్నారనే ప్రచారం జరిగింది. దీంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఇతర నేతలు బుజ్జగించే ప్రయత్నం చేశారు. చివరకు కేసీఆర్ కూడా నచ్చజెప్పేందుకు చూశారు. అందరి మాటలు విన్న అరూరి చివరకు తనకు నచ్చిందే చేశారు. మార్చి 16న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ గూటికి చేరారు. అనంతరం బీజేపీ వరంగల్ ఎంపీ టికెట్ ను అరూరి రమేశ్ కే కేటాయిస్తూ జాబితా విడుదల చేసింది. దీంతో బీఆర్ఎస్ నుంచి వెళ్లి బీజేపీలో చేరిన అరూరి ఎంపీ ఎన్నికల్లో విజయంపై దృష్టి పెట్టారు.బీఆర్ఎస్ నుంచి డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్, బీజేపీ నుంచి అరూరి రమేశ్, కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీ చేస్తుండగా వాళ్లంతా ఒక గూటి పక్షులే కావడం గమనార్హం. పార్టీలు వేరైనా అభ్యర్థులంతా బీఆర్ఎస్ కు చెందిన లీడర్లేననే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి సిట్టింగులను ఓడగొట్టిన జనాలకు ఇప్పుడు మళ్లీ అదే పార్టీ నుంచి వచ్చిన నేతలు అన్ని పార్టీల్లో దర్శనిమిస్తుండటంతో ప్రజలంతా ఇప్పుడు ఎటు వైపు మొగ్గు చూపుతారోననే చర్చ నడుస్తోంది. ఉద్యమ పార్టీగా పేరున్న బీఆర్ఎస్ ను ఆదరిస్తారని ఆ పార్టీ నేతలు చెబుతుండగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కూడా గెలుపు ధీమాతోనే ఉన్నారు. మరో నెల రోజుల్లోనే లోక్ సభ ఎన్నికలు జరగనుండగా జనాల పల్స్ ఎటు వైపు మళ్లుతుందో తెలియాలంటే మరికొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

**బీఆర్ఎస్ పార్టీ వీడడంపై రాజకీయ నిపుణుల సందేహాలు**

**అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కనబర్చిన అసంతృప్తే కారణం..?**

రాబోవు లోక్ సభ ఎన్నికల దృశ్యా తెలంగాణలో ప్రముఖ పార్టీలు చక చకా అభ్యర్థులను ప్రకటిస్తూ గెలుపు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయంగా ఒక్కసారిగా అందరి దృష్టి వరంగల్ పై పడింది. పార్టీలు అన్ని కూడా వరంగల్ అభ్యర్థిని దేవులాడడంలో నిమజ్ఞమై ఉన్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర పరిణామాలు సతరించుకున్నాయి. బీఆర్ఎస్ తరుపున ఎంపి టికెట్ కడియం కావ్యకు ఇచ్చినా.. తర్వాత అరూరి రమేశ్ కు ఇచ్చే యోచనలో మంతనాలు జరిపినా వారు అసంతృప్తితో పార్టీని వీడి వేరే పార్టీలలో చేరారు అనంతరం ఆయా పార్టీలు వారికి టికెట్ కేటాయించడం జరిగింది. కాగా ఇక్కడే రాజకీయ నిపులులు.. ప్రజలు ఆలోచనలో పడ్డారు. బీఆర్ఎస్ టికెట్ ఇస్తా అన్నా కూడా వీరు పార్టీ మారడంపై పార్టీ శ్రేణులు సైతం ఆలోచనలో పడ్డారు. దీనికి కారణం ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పై ఇక్కడి ప్రజలు తీవ్ర అసంతృప్తితో వ్యవహరించడం అనేదే ప్రధానంగా కానస్తున్న సూచన.. కాగా ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకునే వారు పార్టీలు మారి ఉంటారని అంటూ నిపుణులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంలో ఇంకో విషయం కూడా తలెత్తుతున్నది. ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఎంపి అభ్యర్థులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నది బీఆర్ఎస్ పార్టీ బీజాలే అవుతుందడం ప్రజల్లో చర్చనీయామ్శంగా మారింది. ఈ త్రిముక పోరులో ప్రజలు ఎవరి వైపు నిలబడుతారనేది వేచి చూడాల్సిందే.

## ఏసీబీకి చిక్కిన హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): లంచం తీసుకొని అవినీతికి పాల్పడుతున్న పలువురు అధికారుల్ని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటుతున్నారు. తాజాగా పలువురు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు అడ్డంగా దొరికిపోయారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ హెటల్లో లంచం తీసుకుంటూ హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్ ఏసీబీకి చిక్కారు. హుజురాబాద్ డిపోలో పనిచేస్తున్న ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రవీందర్ అనే ఆర్టీసీ డ్రైవర్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని చార్జిమెమో అందించారు. అయితే శాఖా పరమైన కేసు కొట్టివేయడం కోసం డిపో మేనేజర్ శ్రీకాంత్ లంచం డిమాండ్ చేశారు. బాధితుడు గతంలోనే రూ. 10,000 అందించగ మంగళవారం మరో రూ. 20000 రూపాయలు లంచం ఇస్తున్న క్రమంలో ఏసీబీ ఆయన్ను అరెస్ట్ చేసింది. అదే విధంగా రూ.18 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ ఏసీబీకి చిక్కారు. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు సోమశేఖర్ లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో అధికారులు పక్కా ప్రణాళికతో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆసిఫాబాద్‌లో ఎస్సై రాజ్యలక్ష్మి రూ. 25వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఓ వ్యక్తి నుంచి ఆమె రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

## న్యాయవ్యవస్థను కాపాడాలి

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రిటైర్డ్ న్యాయమూర్తులు లేఖ

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): న్యాయవ్యవస్థను కాపాడాలని కోరుతూ సుప్రీంకోర్టు, హైకోర్టులకు చెందిన 21 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు సోమవారం లేఖ రాశారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, బహింగంగా వ్యాఖ్యలు చేసి అవమానించడం ద్వారా కొందరు న్యాయవ్యవస్థను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. అంతేగాక రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కోల్పోయేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థను అగౌరవపరచడమేనని స్పష్టం చేశారు. కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించారు. సమస్యను లేవనెత్తడంతోపాటు, న్యాయ ప్రక్రియలను ప్రభావితం చేయడానికి మోసపూరిత పద్ధతులను అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ఇలా అయితే ప్రజలు పూర్తిగా చట్టంపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు నేతృత్వంలోని న్యాయవ్యవస్థ ఇటువంటి ఒత్తిళ్లకు వ్యతిరేకంగా నిలబడాలని, న్యాయ వ్యవస్థ స్వయంప్రతిపత్తిని రక్షించాలని తెలిపారు. అవినీతి కేసుల్లో కొందరు ప్రతిపక్ష నేతలపై తీసుకున్న చర్యలకు సంబంధించి బీజేపీ, ప్రతిపక్ష పార్టీల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం నేపథ్యంలో ఈ లేఖ రాయడం గమనార్హం. సీజేఐకి లేఖ రాసిన 21 మంది న్యాయమూర్తుల్లో నలుగురు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జీలు. మిగిలిన 17 మంది ఇతర రాష్ట్రాల్లో హైకోర్టుల్లో పని చేసి రిటైరైన వారు ఉన్నారు. కాగా, గత నెల 26వ తేదీన కూడా 600 మంది న్యాయవాదులు సీజేఐకి లేఖ రాసిన విషయం తెలిసిందే. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారని వారి నుంచి న్యాయవ్యవస్థను రక్షించాలని వారు కోరారు.

## శ్రీరామ నవమి ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి కోరిన మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ఈ నెల 17న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచల సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంతరి కొండా సురేఖ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. ఇప్పటికే కళ్యాణ మహోత్సవ ప్రత్యక్ష ప్రసారాలకు భారత ఎన్నికల సంఘం అనుమతి నిరాకరించినందున రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ కు ఈ మేరకు ఆమె లేఖ రాశారు. కులమతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తులు వీక్షించాలనుకునే కళ్యాణ మహోత్సవ ప్రత్యక్ష ప్రసారాలను ఎన్నికల కోడ్ నుంచి మినహాయించాలని కొండా సురేఖ కోరారు.



## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలకు అధికారుల కసరత్తు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 22వ తేదీని విడుదల చేస్తున్నట్లు సమాచారం. ఒకేసారి ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఏప్రిల్ 10వ తేదీతో జవాబు పత్రాల మూల్యాంకన పక్రియ పూర్తియ్యింది. తప్పులు దొర్లకుండా ఉండేందుకు మరోసారి జవాబు పత్రాలను పరిశీలిస్తున్నారు. మొత్తం నాలుగు విడతల్లో మూల్యాంకనం చేసినట్లు అధికారులు తెలిపారు. మార్కుల నమోదుతో పాటు ఎలాంటి సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు కూడా తీసుకున్నారు. పరీక్ష రాసినవారు, గైర్హాజరైనవారు, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన విద్యార్థుల డేటాను కంప్యూటరీకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ మొత్తం కూడా ఏప్రిల్ 21వ తేదీ నాటికి ముగించే ప్రయత్నం చేస్తున్నారు అధికారులు. అన్నీ సానుకూలంగా జరిగితే ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ 22వ తేదీన లేదా ఆ తర్వాత ఏక్షణమైనా విడుదల చేసే అవకాశం ఉంది. ఇక ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది పరీక్షలకు దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు హాజవ్వగా ఇందులో 4,78,527 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. మార్చి 10 నుంచి మూల్యాంకన ప్రక్రియను అధికారులు షురూ చేశారు. మొత్తం నాలుగు విడతల్లో మూల్యాంకన ప్రక్రియను నిర్వహించి ఏప్రిల్ 10 నాటికి మూల్యాంకన ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. జవాబు పత్రాల మూల్యాంకనంలో సిబ్బంది ఎలాంటి తప్పులు చేయవద్దని ఇంటర్ బోర్డు మూల్యాంకన సమయంలో హెచ్చరించింది. గత అనుభవాల దృష్ట్యా.. ఈసారి ఎలాంటి తప్పులు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించింది. అటు ఏపీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు శుక్రవారం (ఏప్రిల్ 12) విడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఏప్రిల్ 12న ఇంటర్ బోర్డు కార్యదర్శి, పరీక్షల కన్వీనర్ ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఏడాది ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ముదిరాజ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక హామీ

### లాయర్లతో సుప్రీంకోర్టులో కేసు గెలిచిలా పోరాడుతామని స్పష్టం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుండి బీసీ-ఏ గ్రూప్‌లోకి మార్చేందుకు పోరాడుతామని ప్రకటించారు. మంచి లాయర్లను పెట్టి సుప్రీంకోర్టులో ఈ కేసు గెలిచిలా పోరాడుతామని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లాలో కాంగ్రెస్ జనజాతర పేరిట బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలనే కేసు సుప్రీంకోర్టులో నడుస్తుంటే పదేళ్లు పాటు మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను 14 ఎంపీ సీట్లలో గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇవ్వలేదని పేదలకు, బీసీ కులాల వారికి టికెట్లు ఇచ్చి గెలిపించిదని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 10 శాతం ఉన్న ముదిరాజ్‌లకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గకరీణ జరగాల్సిందే మాదిగలకు న్యాయం జరగాల్సిందేనని అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# చీకటి రోజు

1919, ఏప్రిల్ 13 భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమనకాండకు పరాకాష్ఠగా, చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల చర్యలకు వందలాది మంది అమాయకులు ప్రాణా లు కోల్పోయిన నేపథ్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం. భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్‌లో) మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తియైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణచివేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లో గల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేల మంది ప్రజలు సమావేశమైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్యకారణం, ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూలను అక్రమంగా నిర్బంధించడాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధాలతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేకపోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాల పాటు కొనసాగాయి.

ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేకపోయాయి. కాల్పుల కారణంగా వందల మంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000కి పైగా మరణిం చారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నం పైన రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. వేల మంది సామాన్య పౌరులు సమావేశమై ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేలమంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. దయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రామ్‌లో 'నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్థిస్తున్నాడు' అని రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరప డానికి 1919లో 'హంటర్ కమిషన్' ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ – తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని ఆపడానికి తానే విధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ –చెప్పాడు.

బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగి వచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడినయ్యుండేవాడిని' అని –హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు. అంతేగాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. జనం చెల్లాచెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్ది పాటి కాల్పుల వల్ల ప్రయోజనం లేదని, జనం అంతా వెళ్ళిపోయే దాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించడం తన బాధ్యత కాదు గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని, ఆసుపత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్ళవచ్చునని కూడా అన్నాడు. భారత దేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్‌లో జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తన కిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశారు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.

# అన్ని జలాశయాల్లో పుష్కలంగా తాగునీరు

**– ప్రతి ఇంటికి వంద శాతం తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యం**

**– విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక**

**– పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**

**– వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ పుష్కలమైన తాగునీరు ఉన్నాయని తాగు నీరు ఉన్నందున ప్రతి గ్రామములో, ప్రతి మున్సిపాలిటీకి నల్లా ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లాలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పై తెలుసుకునేందుకు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను సందర్శించారు. వనపర్తి జిల్లాలోని రామన్ పాడు, గోపాల్ దిన్నె రిజర్వాయర్లలో ఇన్ టేక్ వెల్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్లలో నీటి మట్టం, ఎన్ని రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి, అన్ని ఇంటెక్ వెల్ వద్ద మోటార్లు నడుస్తున్నాయా అనే వివరాలను మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్ వద్ద ముఖ్య కార్యదర్శి మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేసవి లో తాగు నీటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాగు నీటిపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అత్యవసరం అయితే ప్రత్యామ్నాయ మార్గాలు బోరు మోటార్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయించే విధంగా ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ పుష్కలమైన తాగునీరు ఉన్నాయని మిషన్ భగీరథ అధికారులు వాటిని క్రమం తప్పకుండా పంపింగ్ చేసి ప్రజలకు అవసరమైన తాగు నీటిని సరఫరా చేయడం పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడా అంతరాయలు లేకుండా వనపర్తి జిల్లాలోని 392 హాబిటేషన్లు, 5 మున్సిపాలిటీలకు నీటి సరఫరా అందించాలని, ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో ఏ ఒక్క హాబిటేషన్ ఎల్లో, ఆరంజ్ లేదా రెడ్ కేటగిరి లో ఉండడానికి వీల్లేదని, అన్నీ హాబీటేశన్లు గ్రీన్ కేటగిరీ లోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వంద శాతం తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా చిన్న సమస్య వచ్చి ఒకరోజు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రజలు ఆందోళనకు గురి అయి అపోహలు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలకు నీటి సమస్య ఉండదు అనే భరోసా ఇవ్వాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం దిశగా ఆలోచించి పరిష్కరించాలని, అధికారుల స్థాయిలో కాని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులను సూచించారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నీటి సరఫరాపై సరైన వివరాలు అందించకపోవడం తో డీపీవో రమణ మూర్తి పై ముఖ్యకార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీ. ఈ.చెన్నారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్ మోహన్, ఈఈ మేఘా రెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య, ఇంచార్జ్ డీఆర్డీవో నాగేంద్ర, మిషన్ భగీరథ ఏఈ లు, ఇతర అధికారులు ముఖ్య కార్యదర్శి వెంట పాల్గొన్నారు.

# ఎంపీగా చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు పక్కా

**– సీఎం కి కానుకగా ఇస్తాం అంటున్న ఎమ్మెల్యేలు**

**– మహబూబ్ నగర్ లో రోజు రోజు మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**– కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కట్టిన బిజెపి ముఖ్య నాయకులు**

**– బీజేపీ మక్తల్ జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**– కాంగ్రెస్ పార్టీలో రోజుకు వందలలో చేరికల జోష్**

**– నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు**

**– కాంగ్రెస్ కు పెరుగుతున్న ప్రజా ఆదరణ**

**– అన్ని వర్గాలను కలుపుకొని ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యేలు**

**– సీఎం స్వంత జిల్లా కావడంతో ఎంపి స్థానం పై ప్రత్యేక చొరవ**

**– వంశీ విజయం పక్క అంటున్న రాజకీయ విశ్లేషకులు మేధావులు**


**– రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ కు మద్దతు ఇచ్చిందని డీకే అరుణ పై ఆరోపణలు..!!**

**– బిజెపి పార్టీని వీడి గోడ దూకేందుకు సిద్ధమైన కీలక నేతలు...!!**

**– మొన్నటివరకి బీజేపీలో ఇప్పుడు కాంగ్రెస్ ఖాతాలో**

**– చేరికల్లో కాంగ్రెస్ పైచేయి బీజేపీని ఊడ్చి పారేస్తుందిలే**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): వివిధ పార్టీలనుంచి టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు, రాజకీయ భవిష్యత్ కోసం ఇతర పార్టీల్లో చేరుతున్నారు. రాజకీయ నేతల పార్టీల మార్పుతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రాజకీయాలు వేగంగా మారిపోయాయి. లోక్?సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ జిల్లాలోని కీలక నేతలు ఉన్నపార్టీని వీడటం, ఇతర పార్టీల్లో చేరడం వేగంగా జరిగిపోతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత జిల్లా అయిన మహబూబ్ నగర్ పార్లమెంటు విజయం పై అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్నది. మాజీ ఎంపి జితేందర్ రెడ్డి బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరడంలో ముఖ్యమంత్రి కీలక భూమిక పోషించారు. జితేందర్ రెడ్డి బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరడంతో అయన క్యాడర్ మొత్తం బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరుతున్నారు. మక్తల్ నారాయణ్ పేట బిజెపి కి కంచుకోట గా ఉండగా అక్కడ ఉన్న కీలక నేతలు బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరిపోయారు. దీంతో మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మక్తల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుండి పోటీచేసి రెండవ స్థానం లో నిలిచిన జలంధర్ రెడ్డి ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎంపి జితేందర్ రెడ్డి రెండు పర్యాయాలు ఎంపిగా గెలిచిన అనుభవం తో చల్లా వంశీ చంద్ రెడ్డి ని గెలిపించుకుంటామని ధీమాగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి స్వంత జిల్లా కావడం తో ఎలాగైనా చల్లా వంశీ చంద్ రెడ్డి నీ గెలిపించుకొని ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ లోని 7 నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు ఖాయమని తెలుస్తోంది. చల్లా వంశీ చంద్ రెడ్డి ఇప్పటికే న్యాయ యాత్ర పేరిట పార్లమెంట్ పరిధి లోని 7 నియోజక వర్గాల ప్రజల హృదయాల్లో స్థానం మంచి స్థానం సంపాదించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు లోని అసెంబ్లీ ఎన్నికల్లో 7 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఇప్పుడు ఈ ఎమ్మెల్యేలే వంశీ చంద్ రెడ్డికి గెలుపుకు కీలక భూమిక పోషిస్తున్నారని తెలుస్తుంది. ఒక వైపు ముఖ్యమంత్రి స్వంత జిల్లా కావడం మరో వైపు మహబూబ్ నగర్ పార్లమెంటు 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం ఆ పార్టీకి బలం చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మిత్ర పక్షాలైన సిపిఐ సిపిఎం మద్దతు ఉండటం తో అన్ని గ్రామాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెరిగింది. ఒక వైపు పార్లమెంట్ పరిధి లోనీ అన్ని వర్గాల ప్రజలును చల్లా వంశీ చంద్ కలుపుకొని ముందుకు వెళుతున్నారు. మరో వైపు ముఖ్యమంత్రి స్వంత జిల్లా కావడం తో మహబూబ్ నగర్ పార్లమెంటు గెలుపు పై ప్రత్యేకత సంతరించుకున్నది. ఇదిలా ఉండగా బిజెపి ఎంపి అభ్యర్థి డీకే అరుణ బీసీలను అనగతొక్కుతున్నారని ఆ పార్టీ లోని సీనియర్ బిసి నాయకులే పార్టీని వీడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాలలో బిసి అభ్యర్థిని బరిలో దింపి బిఆర్ఎస్ అభ్యర్థి స్వంత అల్లుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గెలిపించున్నారని, మక్తల్ బిజెపి అభ్యర్థి జలంధర్ రెడ్డి నీ కాదని స్వంత తమ్ముడు బిఆర్ఎస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపారని ఆరోపణలు ఉన్నాయి. మహబూబ్ నగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని పెట్టడం లో కూడా డీకే అరుణ కీలక పాత్ర పోషించారని ఆరోపణలు ఉన్నాయి. బిసి అభ్యర్థి శాంతి కుమార్ ను కాదని అధిష్ఠానం డీకే అరుణ కు సీటు కేటాయించిన, డికే అరుణ మాత్రం అన్ని క్యాడర్ లలో రెడ్డి లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బీసీలను అనుగదొక్కుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ ఉపాధ్యక్షురాలు గా ఉండి 14 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క బిజెపి స్థానం కూడ గెలిపించుకోలేకపోయారని విమర్శలు వచ్చాయని పలువురు అంటున్నారు. దీంతో రోజు రోజు బిజెపి ప్రభావం తగ్గి కాంగ్రెస్ బలం పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# దేశంలో మోడీ గాలి వీస్తోంది

**– బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయిన పడవ**

**– కాంగ్రెస్ బీఆర్ఎస్ తోడుదొంగలు**

**– సీరియల్ ఎపిసోడ్ ల రేవంత్ పాలన**

**– మోడీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వంద రోజులో సంచలనాత్మక నిర్ణయాలు ఉంటాయి**

**– ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు కె లక్ష్మణ్**



టేక్మాల్, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండలం, పాల్వంచ గ్రామ సమీపంలో ఆదివారం రోజు జహీరాబాద్ పార్లమెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పటేల్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కామారెడ్డి శాసనసభ్యులు తాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుండి కష్టపడి బీబీ పటేల్ ను పార్లమెంటుకు పంపించాలని అన్నారు. నాలుగు వందలు పార్లమెంటు సీట్లు గెలిచి నరేంద్ర మోడీ ని మరోసారి ప్రధానమంత్రిని చేసి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్ తోడుదొంగలు మరియు కాలేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పి విచారణ పేరుతో రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారన్నారు. కాంగ్రెస్ వాళ్లు రాహుల్ కోసం బానిసలుగా పని చేస్తే కెసిఆర్ ఆయన కొడుకు కూతురు కోసం పనిచేస్తున్నారన్నారు. ప్రధాని మోడీ మాత్రం మనందరి కోసం 24 గంటలు పనిచేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో రోజు పాత్రధారులని విచారిస్తున్నారు. అసలు సూత్రధారులు ఎవరు బయటపెట్టాలి. కేటీఆర్ ను ఉద్దేశిస్తూ ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఫోన్ టాపింగ్ జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అంటాడు. దీనికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు మరియు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంగారాం విజయపాల్ రెడ్డి, ఎండల లక్ష్మీనారాయణ, అరుణతార, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పార్లమెంటు ప్రబారి పెద్దల గంగారెడ్డి, ఆలే భాస్కర్, నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రబారి సంగప్ప, జిల్లా నాయకులు శ్యామయ్య రాజు మండల అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, నాయకులు వడ్డే రాములు, పవన్, రెడ్యా నాయక్, సేనాపతి, మధుసూదన్ రెడ్డి, శంకర్, నాగరాజు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.





# నేడే కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**– కాంగ్రెస్ నాయకులు వడ్డె కృష్ణ**



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట, మదనాపురం మండలంలో పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నేడు మధ్యాహ్నం కొత్తకోట మండల కేంద్రంలో "బీపీర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్" లో నిర్వహించబడున్నని మదనాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమనికి మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిధులుగా హాజరై ఎన్నికల ప్రచారం కు సంబంధించి దిశ నిర్దేశం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనగలరని కోరారు.

# జై భీమ్ యూత్ కు రూ.50 వేలు విరాళమిచ్చిన లక్ష్మారెడ్డి



రాజాపేట, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, పారుపల్లి గ్రామంలో అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు ఆదివారం జరగగా ఈ కార్యక్రమంలో రాపోలు లక్ష్మారెడ్డి పాల్గొని జై భీమ్ యూత్ కు 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ నిర్వాహకులు మాట్లాడుతూ లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జయంతిలో పాలుగోన్న ప్రతి ఒకరికి ధన్యవాదములు తెలిపారు. రాపోల్ లక్ష్మమ రెడ్డి కి జై భీమ్ యూత్ తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకున్నారు. ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమలు చేయాలనీ ఆశించారు.

# ఆపత్కాలంలో బాధితునికి అండగా బిఎన్ఆర్ ట్రస్ట్



యాచారం, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, నందివనపర్తి గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. ఆదివారం రోజు రాత్రి గుండెల్ని సైతం కరిగించేలా హాలీమా మరణం ప్రజల్ని బాధించింది. విధి వక్రీకరించి చిన్న వయసులోనే మృతి చెందిన భాషమోని హాలీమా పార్థీవ దేహానికి బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ప్రవీణ్ తో మాట్లాడి, ఆర్థిక సహాయాన్ని అందించాడు. ప్రవీణ్ కు, అతని కుటుంబ సభ్యుల తో మాట్లాడి మనో ధైర్యాన్ని కొల్పోవద్దని, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాటిచ్చారు. ఈ యొక్క కార్యక్రమం లో గ్రామ పెద్దలు కొంగళ్ళ జోగి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి నివాళులు అర్పించారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలని వినతి

ఆత్మకూర్, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా అమరచింత మండలం కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని పని ప్రదేశంలో టెంట్ సౌకర్యం మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని, వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, పనిముట్ల పారా తట్ట పంపిణి చేయాలని బ్యాంక్ అకౌంట్ లో లాక్ అయిన కూలీ డబ్బులను అందించాలని, కూలీలకు ఏడాదికి 200 రోజులు వాచర్లకు 300 రోజుల పని దినాలు కల్పించాలని, పని ప్రదేశంలో ప్రతి కూలికి తప్పకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులకు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు



శంకర్రాజు, తిరుమల, శ్రీనివాసులు, కురుమన్న, పద్మమ్మ, కురుమన్న, మోహన్, విజయ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని రిసార్ట్ పై చర్యలేవి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మండలం, నెర్రపల్లి గ్రామం నుండి దండుమైలారం వెళ్లే దారిలో సాయి గోకుల్ వెంచర్ కి ఆనుకొని ఎలాంటి అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్ తో పాటు రిసార్ట్ నిర్మాణం హెచ్ఎండిఏ నుంచి గాని గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న నిర్మాణదారులు. ఎటువంటి అనుమతి లేకుండా నిర్మించిన ఆ రిసార్ట్ ను ఎందుకు కూల్చివేయడం లేదో? ఆ రిసార్ట్ నిర్మించిన యజమాని పై ఎందుకంత ప్రేమో? దాని వెనకాల జరిగిన ఒప్పందం ఏమిటోనని పలువురు విమర్శల వర్షం కురిపిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇప్పటికైనా ఆ అనుమతి



లేని రిసార్ట్ ను అధికార యంత్రాంగం కూల్చేయడానికి ఆదేశాలిస్తారా? లేక ఆ రిసార్ట్ యజమానికే వంతపాడుతారో అనేది చూడాలి..!

# దొంగలను పట్టుకున్న పోలీసులు

**– రూ.3500/- నగదు, 3లక్షల 50వేల విలువ చేసే ఆరు సెల్ ఫోన్లు, 2జియో ట్యాబ్ లు స్వాధీనం**

పెబ్బేరు, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): చెడు వ్యసనాలకు బానిసలుగా మారి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ ముఠాలోని ఒక యువకుడితో పాటు ముగ్గురు మైనర్లను పట్టుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.3500/- నగదు 3లక్షల 50వేల విలువ చేసే ఆరు సెల్ ఫోన్లు, 2జియో ట్యాబ్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన గత నాలుగు రోజుల క్రితం పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ మేరకు కొత్తకోట సిఐ రాంబాబు, ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డితో కలిసి సోమవారం వివరాలను వెల్లడించారు. కర్నూల్ అరోరా నగర్ లో నివసించే శివ (19), మరో ముగ్గురు మైనర్లతో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరు జల్సాల కోసం దొంగతనాలను చేయడానికి పథకం వేశారు. దీనికి రాత్రిపూట షాపులు ఎంచుకుని రెక్కి నిర్వహించి రాత్రి వేళల్లో దొంగతనాలను చేసేవారు. ఈ క్రమంలో పెబ్బేరు పట్టణంలో నాలుగు రోజుల క్రితం పెబ్బేరు షాపులో రాత్రిపూట దొంగతనం చేశారు. శనివారం రాత్రి అనుమానాస్పదంగా కనిపించగా వీరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారించగా పెబ్బేరు పోలీస్



స్టేషన్ పరిధిలో గద్వాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిపై మొత్తం ఏడు కేసులున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.3500/- నగదు, 3లక్షల 50వేల విలువ చేసే ఆరు సెల్ ఫోన్లు, 2జియో ట్యాబ్ రెండు బైక్‌ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు ముగ్గురు బాలురులను మహబూబ్ నగర్ జువైనల్ హొంకు పంపారు. ఈ కేసును ఛేదించేందుకు కృషి చేసిన ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిని మరియు పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

# జవహర్నగర్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతాం

**సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కుతాడి శ్రీనివాస్**

జవహర్ నగర్, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ కార్పొరేషన్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తానని సీనియర్ నాయకుడు కుతాడి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మేడ్చల్ నియోజవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్రెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమక్షంలో కుతాడి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా నిరుపేద ప్రజలు నివసించేది జవహర్ నగర్ లోనేనని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చేస్తానని అన్నారు.



అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్, సీనియర్ నాయకుడు శ్రీకాంత్ సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# మెట్ల మార్గాన కొండ కిందికి నడిచి సమస్యలు పరిశీలించిన ఈవో భాస్కరరావు



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 15(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావ్ సోమవారం శ్రీ స్వామివారి మెట్ల మార్గం గుండా స్వయంగా కాలినడకన కొండ క్రిందికి చేరి సమస్యలు స్వయంగా పరిశీలించారు. మార్గ మధ్యలో భక్తుల సౌకర్యార్థము అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజు మెట్ల మార్గంలో శుభ్రంగా ఉండు విధముగా చర్యలు గైకొనవలసినదిగా శానిటేషన్ విభాగం వారిని ఆదేశించారు.

# నేడే కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశం

**– నేడు మండలానికి మక్తల్ ఎమ్మెల్యే రాక**



ఆత్మకూరు, ఏప్రిల్ (తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు స్థానిక సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నన్న హాక కార్యచరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీనివాసులు మండల అధ్యక్షులు పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి, టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మొత్తాల నియోజకవర్గ సీనియర్ నాయకులు సీతా దయాకర్ రెడ్డి, నారాయణపేట డిస్టిక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి జలంధర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఉద్యోగుల రిటైర్మెంట్ లో మార్పులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అధికారులు ప్రాథమికంగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల వయోపరిమితిని 61 ఏళ్లకు పెంచిన విషయం తెలిసిందే. దీంతో మూడేళ్లపాటు రిటైర్మెంట్లు నిలిచిపోయాయి. గత మార్చి 30 నుంచే మళ్లీ ఉద్యోగ విరమణలు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ నిర్ణయంపై నిరుద్యోగులు తీవ్ర నిరసన తెలిపారు. అయినా కేసీఆర్ సర్కార్ తన నిర్ణయాన్ని కొనసాగించింది. ఇక రేవంత్ సర్కార్ ఉద్యోగుల వయోపరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. కేసీఆర్ సర్కార్ నిర్ణయాన్ని కొనసాగిస్తూనే ఉద్యోగ ఖాళీలు పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగుల వయో పరిమితి 61 ఏళ్లు లేదా 33 ఏళ్లుగా ఉండేలా కసరత్తు చేస్తోంది. ఏది ముందు అయితే దానిని పరిగణనలోకి తీసుకునేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. చిన్న వయసులో ఉద్యోగాలు సాధించినవారు 61 ఏళ్ల నిబంధన కారణంగా 33 ఏళ్లకుపైగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు శాఖల్లో ఖాళీలు ఏర్పడడం లేదు. దీంతో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈమేరకు అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్ష ఫలితాలను ప్రకటించి నియామక పత్రాలు అందించింది. ఈ పోస్టులను రేవంత్ సర్కార్ తన ఖాతాలోనే వేసుకుంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రచారం చేసుకుంటోంది. గ్రూప్?1, 2, 3, 4 నోటిఫికేషన్ల ద్వారా మరో 15 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మొత్తంగా 60 వేల పోస్టులు మాత్రమే భర్తీ కానున్నాయి. ఇంకా 1.40 లక్షల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖల్లో ఖాళీలను గుర్తించడంతోపాటు, రిటైర్మెంట్లు పెంచే విధంగా నిబంధనలు సవరించాలని భావిస్తోంది. ఉద్యోగుల రిటైర్మెంట్ నిబంధనలపై త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతుందని సమాచారం. ఈమేరకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి కూడా ఎలాంటి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండదని ప్రభుత్వం భావిస్తోంది.

# మరీ బంగారమాయే

**– 10 గ్రాములు రూ 75,000 దాటి చుక్కలదిక్కే**

**– ఇక వెండి కిలో రూ 85,000 దాటి దూకుడు**

**– ప్రపంచ భౌగోళిక రాజకీయాలే కీలక కారణం**

**– అత్యధిక నిల్వలతో గోల్డ్‌కింగ్‌గా చైనా సత్తా**

న్యూఢిల్లీ : దేశంలో పర్వదినాలు పెళ్లిళ్ల వేళలో బంగారం ధరలు కొండెక్కి , దిగిరాను అనే ధోరణితో అలకవహించాయి. ఇప్పుడు బంగారంతో పాటు వెండి ధరలు కూడా విపరీత స్థాయికి చేరాయి. బంగారం ధర దేశంలో ఇప్పుడు 10 గ్రాముల లెక్కన చూస్తే రూ 75,000 దాటింది. రోజుకు రెండు మూడు వేలు ధరలు పెరుగుతూ పోతున్నాయి. ఇప్పుడు ఇంతకు ముందెన్నడూ లేనంత స్థాయికి చేరాయి. ఈ ఏడాది జనవరి మొదట్లో బంగారం ధర 10 గ్రాములకు రూ 62000 వరకూ పలికింది. క్రమేపీ పెరిగింది. దీనితో వివాహాలకు బంగారం నగలు చుట్టపు చూపులు అయ్యాయి. వెండి ధర ఇప్పుడు కిలోకు రూ 85000కు చేరింది. ధరల విషయంలో ఇప్పుడు వెండి జగమొండి అయింది. అంతర్జాతీయ స్థాయి పరిణామాలు , ప్రత్యేకించి చైనా, రష్యా



అమెరికా ఇతర దేశాల నడుమ అంతర్జాతీయ స్థాయి వాణిజ్య పోరు తీవ్రస్థాయికి చేరడంతో బంగారం ధరలు ఇప్పుడు ఆకాశానికి చేరాయి. ఈ కీలక లోహాలకు పలు దేశాలు పెద్ద ఎత్తున ఏకంగా వందల టన్నుల్లో కొనుగోళ్ల రూపంలో పెట్టుబడులకు దిగడంతో దీని ప్రభావం చిల్లరగా మార్కెట్‌లో ధరల పెరుగుదలకు దారితీసిందని ఆర్థిక , గోల్డ్ వ్యాపార ప్రముఖులు విశ్లేషించారు. బంగారం కొనుగోళ్లలో చైనా అగ్రస్థానంలో నిలిచింది. ఇటీవలి కొద్ది నెలల్లోనే చైనా పలు కారణాలతో 200 టన్నులకు పైగా బంగారం కొనుగోలు చేసింది. దీనితో చైనా వద్ద ఇప్పుడు 2200 టన్నుల వరకూ బంగారం నిల్వలు ఉన్నాయని వెల్లడైంది. అమెరికా, యూరప్ దేశాల నుంచి ఆంక్షలు , విదేశీ మారకద్రవ్య నిల్వల సమస్య లేకుండా చూసుకునేందుకు చైనా భారీ స్థాయిలోనే గోల్డ్ కింగ్ అయి కూర్చుంది.

ఈ క్రమంలోనే భారతదేశం కూడా ఇటీవల 13 టన్నుల మేర బంగారం కొనడంతో , ఇప్పుడు దేశంలో బంగారం నిల్వలు 800 టన్నులను దాటాయి. పలు ప్రాంతాలలో యుద్ధ మేఘాల భయాలు, ఆంక్షల వాతావరణం నెలకొనడంతో భారీ స్థాయిలో దేశాలే టోకున బంగారం నిల్వలను పెంచుకుంటూ పోవడం, విలువలు పడిపోతున్న కరెన్సీ కంటే బంగారం చాలా విలువైనదనే అభిప్రాయం వ్యాపారవర్గాలలో నెలకొనడంతో జనవరి నుంచే భారీ స్థాయిలో బంగారం కొనుక్కోవడం తంతుగా మారింది. ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ వచ్చే సరికి బంగారం మరింత సింగారం అయి కూర్చుంది. అంతర్జాతీయంగా చూస్తే ఈ ఏడాది ఆరంభం నుంచి బంగారం ధరలు ఏకంగా ఇప్పటివరకూ 16 శాతం వరకూ పెరిగాయి.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

## - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మల్హర్ రావు: మండుతున్న ఎండల నేపథ్యంలో పల్లెల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండలంలోని వల్లెంకుంట గ్రామాన్ని ఎంపిఓ విక్రమ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యలు రాకుండా, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించాలన్నారు. మంచినీటి సరఫరాపై తెలంగాణ ప్రభుత్వం సూచించిన ఏడు రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అందరికీ మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కెడిసిఎంఎస్ వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. యువత, క్రీడాకారులతో మాట్లాడారు



వేసవిలో క్రీడాకారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ లో ఒక్క పూటే పారిశుద్ధ్య పనులు

వరంగల్: వేసవి ఉష్ణోగ్రతలు మండిపోతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకోగా.. శానిటేషన్ ఉద్యోగులు ఒక్కపూట విధులను అమలు చేయాలని ఆఫీసర్లను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే పని చేయాలని సూచించారు. దీంతో మున్సిపల్ కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రేటర్ వరంగల్ పరిధిలో పబ్లిక్ హెల్త్, అర్బన్ మలేరియా విభాగాల్లో దాదాపు 2 వేల మందికిపైగా శానిటేషన్ సిబ్బంది పని చేస్తున్నారు. వాళ్లంతా ప్రతిరోజు రోడ్లు శుభ్రం చేయడం నుంచి డ్రైనేజీలు క్లీన్ చేయడం, చెత్త ఎత్తడం, దూరంగా తరలించడం, చెట్ల కొమ్మలు కొట్టడం, గడ్డి తొలగించడం, దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టడం లాంటి పనులు చేస్తున్నారు. తెల్లవారుజాము నాలుగున్నర, ఐదు గంటల నుంచి సాయంత్రం వరకు విధుల్లోనే ఉంటూ శ్రమిస్తున్నారు. కాగా ఇటీవల వేసవి నేపథ్యంలో ఎండలు మండుతుండగా.. పొద్దటి నుంచి సాయంత్రం వరకు ఎండలో పని చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే సిబ్బందికి ఒక్క పూట మాత్రమే విధులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అంతేగాకుండా మధ్యాహ్నం వరకు పని చేసే సిబ్బంది ఎండ దెబ్బకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత డిపార్ట్మెంట్ హెడ్ లకు సూచించారు. ఓరల్ రీ హైడ్రేషన్ సాల్ట్(ఓఆర్ఎస్) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి సరిపడా అందజేయాలని ఇప్పటికే మున్సిపల్ చీఫ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్ కు సూచించారు. దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. ఉదయం ఆరు గంటల నుంచి వాతావరణం వేడెక్కిపోతోంది. ఇక మధ్యాహ్నం వరకు సూర్యుడు నడినెత్తిన తాండవం చేస్తుండటంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కొంతమంది ఇళ్ల నుంచి బయటకు రావాలనే జంకుతున్నారు. కొద్దిరోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నాలుగైదు రోజుల కిందట ఖిలా వరంగల్ మండలంలో 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఇక బుధవారం కూడా వరంగల్ నగరంలో 40 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా.. కనిష్ట టెంపరేచర్ 37 డిగ్రీలుగా రికార్డ్ అయ్యింది. మరో వైపు హనుమకొండ, కాజీపేటతో పాటు గీసుగొండ, నల్లబెల్లి, పర్వతగిరి, హసన్ పర్తి, రాయపర్తి తదితర మండలాల్లో కూడా 35 నుంచి 37 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది. ఇప్పటికే ఎండలు మండిపోతుండగా.. కొన్నిచోట్ల జనాలు ఎండ దెబ్బకు విలవిలలాడుతున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే ఒక్క పూట విధులు కేటాయించడంతో శానిటేషన్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పూత మాత్రమే విధులు కేటాయించి, కార్మికుల సంక్షేమం పై దృష్టి పెట్టడంతో కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే కు ధన్యవాదాలు తెలిపారు.

# బెల్ట్ షాపులపై మహిళల ఆగ్రహం

అదిలాబాద్: విచ్చలవిడి మద్యం అమ్మకాలు కుటుంబాల అభివృద్ధికి కుంటుపడుతున్నాయని ఆ గ్రామ మహిళలకు అగ్రహం తెచ్చిపెట్టాయి. కుటుంబాలు చిన్నబిన్నమవుతు న్నాయని మహిళలు మద్య దుకాణాలపై విరుచుకుపడేలా చేశాయి. అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కోసాయి గ్రామంలో గ్రామ మహిళలు మద్యం అమ్మకాలు కొనసాగించరాదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అంతటితో కాకుండా గ్రామంలోని మద్యం బెల్ట్ దుకాణాలపై పెద్ద ఎత్తున చేరుకొని దాడులు నిర్వహించారు.

గ్రామ శివారులోని బెల్ట్ దుకాణం చేరుకొని అక్కడ మద్యం సీసాలను కింద పారబోసి బాటిల్లను విసిరేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు మాట్లాడుతూ?. యువత మద్యం కు బానిసగా మారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మద్యం మహమ్మారితో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆందోళనకు దిగామన్నారు, మద్యం విక్రయదారులకు మద్యం విక్రయించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోసాయి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే మద్యపానం నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై తేనెటీగలు దాడి చేసిన ఘటనలో 42 మందికి గాయాల య్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం దౌను గూడ గ్రామపంచాయతీ పరిధిలోని రేణిగుడ గ్రామ సమీపంలో గురువారం ఉదయం 60 మంది కూలీలు తవ్వకం పనులు చేస్తున్నారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లో తేనెటీగలు లేచి కూలీలపై దాడి చేశాయి. దీంతో వారు గ్రామం వైపు పరుగు తీశారు. తేనెటీగల దాడిలో 42 మందికి గాయాల య్యాయి. వీరిలో 15 మంది మహిళలు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ రాజర్షి షా.. ఉపాధి హామీ అధికారులను, వైద్య సిబ్బందిని అలర్ట్ చేశారు. వెంటనే జిల్లా కేంద్రం నుంచి 5 అంబులెన్స్ లను ఘటనాస్థలానికి పంపించి బాధితులను ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు. రిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు వెంటనే చికిత్స అందించారు. గాయపడినవారు రెండు రోజుల్లో కోలుకుంటారని వైద్యులు తెలిపారు

# వరంగల్ లో కలవని చేతులు

వరంగల్: వరంగల్ లో కడియం శ్రీహరికి హస్తం నేతలు హ్యాండిస్తారా? కడియం కావ్య గెలుపు కష్టమేనా? అంటే వరంగల్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చూస్తే అవుననే అనిపిస్తున్నాయి. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడాన్ని ఆ పార్టీ శ్రేణులు, ఆశావహులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. కడియం శ్రీహరి తన కూతురు విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు శ్రేణులు కావ్య బరిలో ఉండడాన్ని అంగీకరించడం లేదు. వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కష్టంగా మారింది.

కడియం శ్రీహరి ఆయన కూతురు కాంగ్రెస్ లో చేరడంతో పాటు టికెట్ కేటాయించడంపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో అసంతృప్తి కొనసాగుతూనే ఉంది. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం శ్రీహరిని మనస్ఫూర్తిగా అంగీకరించడంలేదు. కడియం కావ్య విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టాన పెద్దలు చెబుతున్న నేతలు, కార్యకర్తలు మాత్రం ఒప్పుకోవడం లేదు. కడియం శ్రీహరి, కావ్య పై. బహిరంగంగా వసంతృప్తిని వ్యక్తపరచకున్న తెర వెనుక మాత్రం కడియం కావ్య కు వ్యతిరేకంగానే వ్యవహరిస్తున్నట్టు తెలుస్తుంది. కడియం కావ్య అభ్యర్థిత్వం ఖరారైన నాటి నుండి ఆశావాహులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. వరంగల్ పార్లమెంటు టికెట్ కోసం పదుల సంఖ్యలో పోటీ పడ్డ ప్రధానంగా ఐదుగురు పేర్లు వినిపించాయి. ఎప్పుడైతే కడియం కావ్యకు టికెట్ ఖరారు కావడంతో ఆశావాహులంతా ఒక్కసారి అసంతృప్తి గురై పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని రెండు రోజుల ముందు వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం ఏమిటని ముఖ్య నేతల వద్ద ఆవేదనను వెళ్లగక్కి దూరంగా ఉంటున్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కడియం కాంగ్రెస్ నేతలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన పార్టీ కోసం పనిచేశామని.. అటువంటి నాయకుడికి ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే అభిప్రాయం ఇంకా కొనసాగుతుంది. అంతేకాదు అదిస్థానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కడియం శ్రీహరి తన కూతుర్ని వెంటవేసుకొని మండల, నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో కార్యకర్తల, ద్వితీయ శ్రేణి నేతల అసంతృప్తి బయటపడు తూనే ఉంది. గెలిచే సీటును అనవసరంగా కడియం కావ్యకు కట్టబెట్టారని నేతలు వారికి వారే చర్చించుకుంటున్నారు.

నేతలు సమావేశాలకు వచ్చిన వచ్చామా... వెళ్ళామా అన్న పద్ధతిలోనే ఉంటున్నారు. అయితే కడియం శ్రీహరి, కడియం కావ్య పై రోజురోజుకు అసంతృప్తి పెరుగుతుంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం చేరికపై అసంతృప్తితో ఉన్న అధిష్టానం నిర్ణయం కావడంతో తప్పని పరిస్థితిలో కడియంతో నడవడం జరుగుతుంది. గెలుపు కోసం ఎవరు ప్రయత్నించే పరిస్థితి మాత్రం కనబడడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఓవరాల్ గా యాంటీ కడియం రాజకీయం నడుస్తుంది. ప్రజల్లో కూడా కడియంపై వ్యతిరేకత పెరుగుతుంది. 10 సంవత్సరాలు పదవులు అనుభవించిన కడియం కాంగ్రెస్ పార్టీలో అధికారం కోసం వచ్చారనే చర్చ జరుగుతుంది.

అంతేకాకుండా బీజేపీ, బీఆర్ఎస్ లకు కడియం శ్రీహరి టార్గెట్ గా మారారు. ఎందుకంటే బిజెపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ఆరూరి రమేష్ కడియం శ్రీహరి వల్లనే నాకు బిఆర్ఎస్ లో అన్యాయం జరిగిందని కోపంతో ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కు మోసం చేసి కడియం పార్టీ నుండి వెళ్లిపోయారని బీఆర్ఎస్ సైతం కడియం ను టార్గెట్ చేసింది. రెండు పార్టీలకు కడియం ఓటమి లక్ష్యంగా మారింది. అటు సొంత పార్టీలో అసంతృప్తి, ప్రతిపక్షాలకు టార్గెట్ అవ్వడంతోపాటు ప్రజల్లో వ్యతిరేకత.. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో ఓటు వేయాలని ఉన్నా కడియం అనే ఒకే ఒక సాకుతో కాంగ్రెస్ ఓట్లు ఇతర పార్టీలకు మల్లె అవకాశం ఉంది. దీంతో కడియం కావ్య గెలుపు కష్టంగా మారుతుంది.

# భువనగిరి గురుకుల పాఠశాలలో 8 మందికి అస్వస్థత


## - ఏరియా ఆసుపత్రికి తరలింపు
## - కలుషిత ఆహారమే కారణం



భువనగిరి: భువనగిరి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని ఎనిమిది మంది విద్యార్థులు శనివారం అస్వస్థత గురయ్యారు. హుటాహుటిన తెల్లవారుజామున వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాత్రి తిన్న ఆహారమే కారణమని పేర్కొంటున్నారు. గురుకుల పాఠశాలకు చెందిన టీ కార్తిక్, ఎం శ్రీవత్సవ, ఏ అజయ్, బి భవిష్, అజయ్, పి రిషిత్, ఎం జస్వంత్, పి జస్వంతులు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు ఒక విద్యార్థి వాంతులు, విరోచనాలు చేసుకోవడంతో ఆసుపత్రిలో చేర్చారు. 6 గంటల 30 నిమిషాలకు మరో విద్యార్థి కడుపునొప్పి అంటూ బాధ పడ్డాడు. దీంతో ఇద్దరిని చేర్పించిన తర్వాత ఉదయం 11 గంటలకు మరో ఆరుగురు విరోచనాలు కడుపు నొప్పితో బాధపడుతుండడంతో వారిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స అందించారు. కలుషిత ఆహారం తీసుకోవడంతోటే కడుపునొప్పి విరోచనాలు అయినట్లు డాక్టర్లు తెలిపారు. మిగతా విద్యార్థులను డాక్టర్ల పర్యవేక్షణలో పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు విద్యార్థుల యొక్క పరిస్థితిని తెలుసుకొని ఆరా తీశారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కలుషిత ఆహారానికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భూ సమస్య పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్మించాలి

## - ఇదే అంబేద్కర్‌కు అర్పించే నివాళి : జయంతి సభలో టి.సాగర్, ఆర్.వెంకట్రాములు



హైదరాబాద్: భూ సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను నిర్మించడమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు అర్పించే నిజమైన నివాళి అని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిని జాతీయం చేసి పేదలకు పంచాలని చట్టసభల్లో డిమాండ్ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దున్నేవానికి భూమి కావాలని పోరాడి ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచేటట్టు కమ్యూనిస్టులు పోరాడితే, నేడు ఆ భూములను ఢిల్లీలో మోడీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పేదల చేతుల్లోని భూములను లాక్కుంటున్నదని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పునరావాస ప్యాకేజీ కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంటరానితనం, కులవివక్ష, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై దాడులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్ల కోసం పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. ఆహార భద్రతా చట్టాన్ని మోడీ సర్కారు సరిగా అమలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదనీ, ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యం సేకరణ చేయ కుండా ఆపేసిందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న సామాజిక ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలను చేయడమే అంబేద్కర్‌కు అర్పించే నివాళి అన్నారు.

రాజ్యాం గం స్థానంలో కులవివక్ష, అంటరానితనం అసమానతలు కొనసాగించే మన ధర్మం శాస్త్రాన్ని తీసుకురావాలని చూస్తున్న మతోన్మాద బీజేపీ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బొప్పని పద్మ, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, రాష్ట్ర నాయకులు కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన అప్పులు.. పెరిగిన రీపేమెంట్లు..

## - కొత్తగా తెచ్చిన రుణాలు రూ.17,618 కోట్లు
## - వెంటాడుతున్న పాత అప్పుల భారం
## - వడ్డీలు సహా కిస్తీల చెల్లింపులకు రూ.25,911 కోట్లు
## - రాష్ట్ర ఖజానా పరిస్థితి ఇదీ
## - గట్టెక్కేందుకు మార్గాలు అన్వేషిస్తున్న సర్కారు





హైదరాబాద్: ఒకవైపు పదేండ్ల అప్పులు.. వాటికి నెలానెలా కట్టాల్సిన వడ్డీలు.. మరోవైపు ప్రస్తుత అవసరాల కోసం తీసుకొస్తున్న రుణాలు వెరసి రాష్ట్ర ఖజానా కిందా మీదా అవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిన సంగతి విదితమే.

వాటికి చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలే ఇప్పుడు తడిసిమోపెడవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ అంటే 2023 డిసెంబర్ నుంచి ఏప్రిల్ 13 వరకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్, బడ్జెటేతర రుణాలన్నీ కలిపి రూ.17,618 కోట్ల మేర అప్పులు చేసింది. ఇదే సమయంలో రేవంత్ ప్రభుత్వం గత అప్పులకు సంబంధించిన రీపేమెంట్ల కింద (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు తిరిగి చెల్లింపులు) రూ.25,911 కోట్లను చెల్లించింది. ఆ మేరకు తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారాన్ని తగ్గించామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు నెలల్లో తెచ్చిన కొత్త అప్పులు (రూ.17,618 కోట్లు) గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు చెల్లించేందుకు కూడా సరిపోకపోవటం గమనార్హం. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన అప్పులకు వడ్డీలు కలిపి తిరిగి చెల్లించేందుకు గత 125 రోజుల్లో కాంగ్రెస్ సర్కార్ సగటున రోజుకు రూ.207 కోట్లు ఖర్చు పెట్టింది. దీన్నిబట్టే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ రకంగా గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులకు సంబంధించిన వడ్డీలు, కిస్తీలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందని ఆర్థికశాఖ అధికారులు తెలిపారు. తద్వారా పదేండ్లలో రాష్ట్ర ఖజానాపై మోయలేనంతగా పెరిగిన రుణభారాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. వీటికి తోడుగా ప్రభుత్వం ప్రజోపయోగమైన నిర్మాణాలకు, పనులకు మరో రూ.5,816 కోట్లను మూలధన వ్యయంగా ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చేసినట్టుగా ఇప్పుడు అప్పుల జోలికి వెళ్లకుండా నియంత్రణ పాటిస్తున్నామని ఓ అధికారి వ్యాఖ్యానించారు. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకోవటం ద్వారా ప్రణాళిక, ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. మరోవైపు 2023 డిసెంబరు నుంచి ఇప్పటిదాకా నాలుగు నెలల వ్యవధిలో రేవంత్ సర్కార్ రూ.15,968 కోట్ల మేర అప్పులను తీసుకుంటే, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి (డిసెంబరు నుంచి ఏప్రిల్ నాటికి) బీఆర్ఎస్ సర్కార్ 19,569 కోట్లను, 2021-22లో రూ.26,995 కోట్ల మేర అప్పులను తీసుకోవటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ (2024-25)లో రుణాలకు సంబంధించి రూ.59,625 కోట్లను అంచనా వేసుకోగా, ఇప్పటి వరకూ రూ.2,500 కోట్ల వరకూ రుణాలను తీసుకున్నామని ఆర్థిక శాఖ వర్గాలు వివరించాయి.

# ప్రతి ఒక్కరిని జీవించనిద్దాం

## - ఆర్.ఆర్.యదుకృష్ణ



హైదరాబాద్: మనం జీవించడమే కాకుండా ప్రతి ఒక్కరిని జీవించనిద్దామని బారతీయ యోగ సంస్థాన్ (బీవైఎస్) హైదరాబాద్ వెస్ట్ అధ్యక్షులు ఆర్.ఆర్.యదుకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ నిర్వహించిన బీవైఎస్ 58వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసుధైక కుటుంబ భావనతో ప్రతి ఒక్కరి ఆనందం కోసం, సమానత్వం కోసం బీవైఎస్ పని చేస్తున్నదని తెలిపారు. దేశ, విదేశాల్లో 4 వేలకు పైగా బీవైఎస్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నిర్వాహక అధికారి మధుకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం బీవైటస్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ ప్రభు ఛీఫ్ ప్యాట్రన్ బ్రిజ్ వాల్ జీ, బీవైఎస్ సాధకులు హర్నాథ్ రెడ్డి, పి.రాజేశ్వర్, శ్రీనివాస్, ప్రొఫెసర్ శ్రీధర్ రావుమోహన్ లాల్ జీ తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ పరిశ్రమతో మనుగడకు ముప్పు: సీపీఐ(ఎం)

**- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్**

**- ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు..**



బెజ్జంకి : మండల పరిధిలోని గుగ్గిల్ల,పోతారం గ్రామ శివారుల్లో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ వల్ల మానవ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదని రానున్న భవిష్యత్తు తరాల దృష్ట్యా పరిశ్రమల నిర్మాణాలను ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. గుగ్గిల్ల,పోతారం గ్రామాల్లోని ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కొందరి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులను మభ్యపెట్టి దొంగచాటుగా అభ్యంతరం లేదని అనుమతులు పొందారని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమ భవిష్యత్తు కోసం అరాటపడుతూ పరిశ్రమల వల్ల కలిగే అనర్థాల దృష్టితో నిర్మాణాలపై అయా గ్రామాల ప్రజలు నిరసనలు చేపడుతూ పోరాటాలు చేస్తూంటే, పోలీస్ యంత్రాంగం పరిశ్రమల యాజమాన్యాల పక్షాన నిలబడడం ప్రజల పోరాటాలను అణచివేయడమేనన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు,పోలీస్ యంత్రాంగం యాజమాన్యాలకు తోత్తులుగా వ్యవహరించకుండా ప్రజల పక్షాన నిలబడాలని లేని పక్షంలో ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని చేస్తున్న పోరాటంలో ప్రజలతో పాటు సీపీఐ(ఎం) పాలుపంచుకుని పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయిక్రిష్ణ,సంగ ఎల్లయ్య,బోనగిరి దుర్గయ్య పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా వైద్యాధికారి బానోతు కళావతి భాయ్**



దంతాలపల్లి : మహిళల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా వైద్య సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి బానోతు కళావతి భాయ్ అన్నారు. ం

ాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య శ్రేయసే కర్తవ్యం గా ప్రతి మహిళల పట్ల ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహణ సక్రమ రితిలో జరగలేదని, మహిళలకు వైద్య పరీక్షలు ఉ త్తీమాటేనా అనే కథనం హాస్పటల్లో మందుల నమోదు రిజిస్టర్లను , పరిశీలించి 4105 బ్యాచ్ నెంబర్ లో గల ఆర్ ఎల్ బాటిల్ను తనిఖీ చేశారు 2020 ఆర్థిక సంవత్సరం నుంచి 2024 మే 13 వరకు పంపిణీ చేసిన స్టాక్ రిజిస్టర్ ని తనిఖీ చేయగా 4105 ఆర్ ఎల్ సెలూన్ బాటిల్ తమ ఆసుపత్రిది కాదని మీడియాకు తెలియజేశారు. ఆర్ ఎల్ లీకేజీతో ఫంగస్ వ్యాపించి అనారోగ్యానికి కారణమైన మందులపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లను నిబంధనల ప్రకారం టెస్టులు చేసి సంబంధించిన మందులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. రోజువారి వస్తున్న ఓపి సంఖ్యను పెంచాలనీ, నాణ్యత ప్రమాణాలతో వైద్య పరీక్షలు సేవలు అందించాలని, వ్యాధులు ఆర్థికంగా మానసికంగా నష్టపరుస్తాయని, సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, రోగుల పట్ల మర్యాదగా ఉండాలని సమస్యలు తలెత్తకుండా చూడాలని కళావతి భాయ్ అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబానికి పెద్ద ఆసరుగా ఉంటుంరాని , ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వైద్యాధికారులు పరీక్షించి టెస్టులు రాసిన యెడల తప్పనిసరిగా చేయించుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడాలని ఆమె సూచించారు.

వైద్యాధికారులు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. నిర్లక్ష్యంగా పనిచేసిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అంబరీష, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ కే మంగమ్మ, మండల వైద్యాధికారి చైతన్య, సి హెచ్ ఓ బాలాజీ నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వారణాసి లో పోలీసుల డ్రెస్ కోడ్ మార్పు

లక్నో: ఎవరైనా ఇప్పుడు వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయ గర్భగుడిలోకి వెళితే అక్కడ ఉన్నవారిని చూసి పూజారులు అనుకుని మోసపోకండి. ఎందుకంటే అతను పూజారి లేదా పోలీసు కావచ్చు. బహుశా ఇలా చెప్పడం వలన కొంచెం వింతగా ఫీల్ కావొచ్చు. అయితే వాస్తవానికి ఇది పూర్తిగా నిజం. ఇప్పుడు కాశీ విశ్వనాథ ఆలయంలో పూజారుల వేషధారణలో కొంతమంది పోలీసులను మోహరించారు. వారణాసి పోలీసు డ్రెస్ కోడ్ మారింది. ఈ మేరకు పోలీస్ కమిషనరేట్ తీసుకున్న నిర్ణయంపై ఉత్తరప్రదేశ్‌లో రాజకీయనేతలు తీవ్ర విమర్శలు మొదలు పెట్టారు.పోలీసు సిబ్బంది యూనిఫారానికి బదులు పూజారులు ధరించాల్సిన దుస్తులను ధరించే పరిస్థితి ఏంటనేది ఇప్పుడు అందరి మదిలో తలెత్తే ప్రశ్నలు. అసలు కాశీ విశ్వనాథ ఆలయంలో అర్చకుల వేషధారణలో పోలీసులను మోహరించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అని అనుకుంటుంటే.. డ్రెస్ కోడ్ ను మార్చడం వెనుక ఉన్న రీజన్ గురించి తెలుసుకుందాం.. గత కొద్ది రోజులుగా కాశీ విశ్వనాథ దేవాలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని పోలీసు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో భక్తులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం, నెట్టివేయడం వంటి ఫిర్యాదులు పలుమార్లు వినిపించాయి. ఆలయంలో పోలీసుల తీరుపై ఆరోపణలు వచ్చాయి.

అంతే కాకుండా ఆలయంలో పోలీసులను చూసి భక్తులు అసౌకర్యానికి గురవుతున్నట్లు గుర్తించారు. ఈ కారణాలను గురించిన అధికారులు ఆలయంలో విభిన్నమైన పోలీసింగ్ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని భావించి డ్రెస్ కోడ్ విషయంలో అటువంటి నిర్ణయం తీసుకున్నారు. పూజారి మాటలను భక్తులు తేలిగ్గా స్వీకరిస్తారనే వాదన కూడా వినిపిస్తోంది. అందుకే అర్చకుల వేషధారణలో పోలీసులను మోహరించారు. అంతేకాకుండా కాశీ విశ్వనాథ దేవాలయంలో నో టచ్ పాలసీ ఉంది. వారణాసి పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఒకే షిఫ్టులో 6 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నారు. వీరందరికీ గర్భగుడి బాధ్యతలను అప్పగించారు. వీరిలో ఇద్దరు పోలీసులు కాశీ విశ్వనాథ ఆలయ గర్భగుడిలో అర్చకుల వేషధారణలో ఉంటారు. మిగిలిన నలుగురు పోలీసులు గర్భగుడిలోని వివిధ ద్వారాల వద్ద మోహరించనున్నారు. రాజకీయ దుమారం కూడా మొదలు

వారణాసి కమిషనరేట్ నిర్ణయంపై ఇప్పుడు యూపీలో రాజకీయ దుమారం చెలరేగింది. దీనిపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా తొలి పోస్ట్ చేశారు. పోలీసులు పూజారుల వేషం ధరించడం ఏ 'పోలీస్ మాన్యువల్' ప్రకారం సరైనదని ఆయన ట్వీట్‌లో ప్రశ్నించారు. ఇలాంటి ఆదేశాలు ఇచ్చే వారిని సస్పెండ్ చేయాలి. రేపు ఏ దుండగుడైనా దీన్ని సద్వినియోగం చేసుకుని అమాయక ప్రజానీకాన్ని లూటీ చేస్తే, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, పరిపాలన ఏమి సమాధానం చెబుతుంది.. ఇది ఖండించదగిన చర్య అంటూ పేర్కొన్నారు.

**నో టచ్ పాలసీ అంటే ఏమిటి?**

ఈ విధానం ప్రకారం పోలీసులు భక్తులను ముట్టుకోరు.

భక్తులను పోలీసులు బయటకు నెట్టడంపై నిషేధం విధించారు.

పోలీసులు కేవలం విజ్ఞప్తి చేసి భక్తులను ముందుకు వెళ్లమని కోరతారు.

పూజారి వేషధారణలో ఉన్న ఈ పోలీసులు గుడి దగ్గర, గర్భగుడిలో రద్దీని నియంత్రిస్తారు.

అదే సమయంలో ఈ పోలీసులు భక్తులకు మార్గనిర్దేశం చేస్తారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ ఆకర్ష్

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతూండటంతో కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించారు. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ నేతలే కాంగ్రెస్ లో చేరుతూ వస్తున్నారు. తాజాగా బీజేపీ నియోజకవర్గ ఇంచార్జులను కూడా పార్టీలో చేర్చుకుంటున్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్**

భారతీయ జనతా పార్టీకి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిన పులి మామిడి రాజును సీఎం అభినందించారు. బీజేపీ తరపున పోటీ చేసిన పులి మామిడి రాజు 21 వేల ఓట్లను తెచ్చుకుని మూడో స్థానంలో నిలిచారు.

**కాంగ్రెస్‌లో చేరిన మక్తల్ ఇంచార్జ్ జలంధర్ రెడ్డి**

మక్తల్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రోజు రాత్రి బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆయన మాజీ ఎంపీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు .పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానానికి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు .పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీజేపీ అంతర్గత రాజకీయాల కారణంగా పలువురు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. టిక్కెట్ దక్కని కారణంగా జితేందర్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు మహబూబ్ నగర్ వ్యాప్తంగా పరిచయాలు ఉండటం, తన అనుచరుల్ని ఆయన కాంగ్రెస్ పార్టీలో చేర్పిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోపు మరికొంత మందిని చేర్చుకునేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది.

# లష్కర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్**

**- మతతత్వ బీజేపీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి : వీహెచ్**

**- ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి దానం : డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి**



అంబర్‌పేట: కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపించి లష్కర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని చే నెంబర్ చౌరస్తాలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీజేపీ మత రాజకీయాలు చేస్తున్నదని, ఆ పార్టీ అభ్యర్థి కిషన్ రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం డిపాజిట్ కూడా దక్కదని అన్నారు. కేంద్ర మంత్రిగా అంబర్‌పేట నియోజకవర్గానికి ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. ఐదు సంవత్సరాలు గడిచిపోయినా అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో కొన్ని పరిస్థితుల వల్ల తాను పార్టీ మారానని.. మళ్లీ సొంత గూటికి తిరిగి రావడంతో పక్షికి రెక్కలు వచ్చిన విధంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి రోజూ 50 మంది ఓటర్లను కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించి వారిని చైతన్యం చేయాలని తెలిపారు. బీఆర్ఎస్ తనపై కోర్టులో కేసు వేసిందని, దానికి సమయం వచ్చినప్పుడు కోర్టులోనే సమాధానం చెప్తానని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు సరైన సమయంలో అవకాశాలు కల్పిస్తామన్నారు. మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అవినీతి ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తే నిజమైన కాంగ్రెస్ వారికి అన్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని శాఖల్లో అవినీతి జరిగిందని ఆరోపించారు. నయీం ఆస్తుల విషయంలో పోలీసులతో బీఆర్ఎస్ కుమ్మక్కై కొట్టేసిందని, వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మతతత్వ బీజేపీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. డాక్టర్ రోహిన్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి తెలంగాణ నుంచి కనీసం 14 సీట్లు గెలవాలన్నారు. ఐదేండ్లు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి.. బీజేపీ కార్యకర్తలకూ సహాయం చేయని దౌర్భాగ్యస్థితిలో ఉన్నారని విమర్శించారు. బీఆర్ఎస్ త్వరలోనే ఖాళీ అవుతుందని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, డీసీసీ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, మాజీ కార్పొరేటర్లు దిద్ది రాంబాబు, గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, సీనియర్ నాయకులు తోలుపునూరి కృష్ణ గౌడ్, లక్ష్మణ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, లక్ పతి యాదగిరి గౌడ్, పోలినేని రామ్మోహన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జమ్మూ కశ్మీర్ కు రాష్ట్రహోదా

శ్రీనగర్: జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదాపై ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే రాష్ట్ర హోదా దక్కుతుందని వెల్లడించారు. అంతే కాదు. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు కూడా త్వరలోనే జరుగుతాయని తెలిపారు. జమ్ముకశ్మీర్‌లోని ఉధంపూర్‌లో ఓ ర్యాలీలో పాల్గొన్న మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకునే ఆలోచిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ జమ్ముకశ్మీర్‌లో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, త్వరలోనే పూర్తి సినిమా చూపిస్తామని తేల్చి చెప్పారు. ఇక్కడి ప్రజలు తమ కలలు నిజం చేసుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని భరోసా ఇచ్చారు. జమ్ముకశ్మీర్‌లో ఎలాంటి ఉగ్రవాద భయం లేకుండా, హింసకు తావు లేకుండా లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. "ఈ మోదీ ఎప్పుడైనా ముందుచూపుతోనే ఉంటాడు. ఇప్పటి వరకూ జమ్ముకశ్మీర్‌లో వచ్చిన మార్పులు ట్రైలర్ మాత్రమే. రానున్న రోజుల్లో అందమైన సినిమాని చూపిస్తాం. ఇక్కడ త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతాయి. రాష్ట్ర హోదా కూడా దక్కుతుంది. ఎమ్మెల్యేలు, మంత్రులతో ఇక్కడి ప్రజలు ముఖాముఖి మాట్లాడొచ్చు. వాళ్ల ఆకాంక్షలేంటో చెప్పుకోవచ్చు. లోక్‌సభ ఎన్నికలు రాళ్ల దాడి, ఉగ్రదాడి, హింసాత్మక వాతావరణం లేకుండా చాలా ప్రశాంతంగా జరుగుతాయన్న నమ్మకం నాకుంది. "ఈ సమయంలోనే కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించారు. జమ్ముకశ్మీర్ ప్రజల కష్టాల్ని తీర్చేందుకు ఆర్టికల్ 370ని రద్దు చేసినట్టు గుర్తు చేశారు. ఈ నిర్ణయం తీసుకోవడంలో కాంగ్రెస్ నాన్చుడు ధోరణితో ఉందని మండి పడ్డారు. ఆర్టికల్ 370 ని మళ్లీ రాజ్యాంగంలోకి తీసుకొచ్చే ధైర్యం చేయాలంటూ కాంగ్రెస్ సహా మిగతా ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసిరారు ప్రధాని మోదీ. 2019 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జమ్ముకశ్మీర్‌కి ఆర్టికల్ 370ని రద్దు చేసింది. అయోధ్య రామ మందిర నిర్మాణాన్నీ కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండి పడ్డారు ప్రధాని మోదీ. రామ మందిరం అనేది ఎన్నికల అంశం కాదని తేల్చి చెప్పారు. విదేశీయులు కొందరు వచ్చి మన దేశంలోని ఆలయాలను ధ్వంసం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆలయాలను కాపాడుకునేందుకు చాలా మంది పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు. అప్పట్లో కాంగ్రెస్ నేతలంతా పెద్ద పెద్ద బంగ్లాలో ఉన్నారని, కానీ అయోధ్య రాముడిని మాత్రం టెంట్‌లో పెట్టారని విమర్శించారు.

# డెడ్ స్టోరేజీకి నాగార్జునసాగర్ ప్రాజెక్టు

**- ప్రస్తుత జలాశయం నీటిమట్టం 510.30 అడుగులు**

**- హైదరాబాద్‌కు తాగునీటి సరఫరాపై తీవ్రప్రభావం**

**- ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకూ పొంచివున్న ముప్పు**

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న అధికారులు**

నాగార్జునసాగర్: రెండు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలకు సాగు, తాగునీటిని అందిస్తున్న నాగార్జున సాగర్ జలాశయం ప్రమాదకర స్థితికి చేరింది. గతేడాది అనుకున్న స్థాయిలో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో వర్షాలు లేకపోవడంతో నాగార్జునసాగర్ జలాశయం కనిష్ట నీటిమట్టానికి చేరువలో ఉంది. ఆయకట్టు కింద ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రభుత్వం క్రాఫ్ హాలిడే ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు వేసవి కాలం కావడంతో కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రమైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ప్రాజెక్టు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ నెల 1వ తేదీ నుండి వారం రోజుల పాటు తాగునీటి అవసరాల కోసం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసింది. మరోవైపు ఒప్పందం ప్రకారం ఆంధ్ర రాష్ట్రానికి తాగునీటి అవసరాలకు ఐదు టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్నది. సాగర్ జలాశయం డెడ్ స్టోరేజీకి చేరువలో ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ అవసరాలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే అవకాశం కూడా లేదు. ఇప్పటికే శ్రీశైలం అడుగంటి పోయింది. ఈ లోపల వర్షాలు పడకుంటే రాబోయే మూడు నెలల పాటు తాగునీటి అవసరాలు ఎలా తీర్చాలనే దానిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

హైదరాబాద్ తాగునీటి సరఫరాపై తీవ్రప్రభావం

నాగార్జునసాగర్ జలాశయం శుక్రవారం సాయంత్రానికి కనిష్ఠ నీటిమట్టానికి చేరువలో ఉంది. సాగర్ జలాశయం గరిష్ఠ నీటిమట్టం 590.5050 అడుగులు కాగా కనిష్ఠ నీటిమట్టం 510 అడుగులు. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 510.30 అడుగులుగా ఉంది. దీంతో హైదరాబాద్‌కు తాగు నీటి విడుదలకు ఇబ్బందిగా మారనుంది. సాగర్‌లో 510 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఎలిమినేటి మాధవరెడ్డిప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా హైదరాబాద్‌కు తాగునీటిని అందించడం వీలవుతుంది. తగ్గితే మాత్రం అక్కడి పంపులు నడపడం సాధ్యం కాదు. రెండు తెలుగు రాష్ట్రాల నీటి అవసరాలకుగాను 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకునేందుకు ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో 510 అడుగుల కంటే నీటిమట్టం తగ్గితే అది హైదరాబాద్ తాగునీటి సరఫరాపై తీవ్రప్రభావం చూపనుంది.

# గుడ్, బ్యాడ్ టచ్ పై పిల్లలకు అవగాహన ఉండాలి

సిటీ: గుడ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన పిల్లలకు ఉండాలని, అప్పుడే అవి ఆరోగ్యకరమైన సంబంధాలను పెంపొందిం చడానికి సహాయపడుతుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. సామాజిక వేత్తలు హిమజ, లోహిత, మల్లిశ్వరీ ఆధ్వర్యంలో చాంద్రాయణ గుట్టలో ఉన్న రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్స్ క్యాంప్‌లో అమ్మాయిలకు స్కూల్‌లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలకు ఎటువైపు నుంచి, ఎప్పుడు, ఏ ఆపద వస్తుందో తెలియట్లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేయడం చాలా అవసరమని చెప్పారు. చిన్న చిన్న సంఘ టనలు, కథల రూపంలో తెలియ చెప్పారు. ఎదుటి వ్యక్తి ఏ విధంగా ప్రవర్తిస్తే బ్యాడ్ టచ్ కింద భావించ వచ్చో స్పష్టంగా చెప్పారు. ఉదాహ రణకు అభ్యంతరకర ప్రదే శాల్లో తాకడం, అసహజంగా ప్రవర్తించ డం, ఒంటరిగా ఎవరూ లేని చోటు కు తీసుకెళ్లడం, అభ్యంత రకరమైన పనులు చేయడం.. ఇలాంటివన్నీ చిన్న చిన్న కథల రూపంలో వారికి అర్థమయ్యే రీతిలో చెప్పారు. మంచి స్పర్శ చెడు స్పర్శ గురించిన జ్ఞానంతో పిల్లలు తమ హక్కులను నొక్కి చెప్పగలరన్నారు .అవాంఛిత శారీరక సంబంధానికి "వద్దు" అని చెప్పవచ్చన్నారు.



# నీటి కేటాయింపులు

- తెలంగాణకు 8.5, ఏపీకి 5.5 టీఎంసీలు
- కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ నిర్ణయం
- వచ్చే నెలలో మరోసారి భేటీ

హైదరాబాద్: వేసవికాలం నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) కీలక నిర్ణయం తీసుకుంది. నాగార్జునసాగర్ జలాశయంలో 500 అడుగులపై ఉన్న 14 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలంటూ కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సూచించింది. అందుబాటులో ఉన్న 14 టీఎంసీల్లో తెలంగాణకు 8.5 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 5.5 టీఎంసీల నీటిని కేటాయించింది. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి డీఎం రాయిపురే నేతృత్వంలో త్రిసభ్య కమిటీ, హైదరాబాద్ జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. దాదాపు రెండు గంటలపాటు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాగర్ జలాశయంలో అందుబాటులో ఉన్న నీరు, తెలుగు రాష్ట్రాల్లోని నీటిఎద్దడి తదితర అంశాలపై త్రిసభ్య కమిటీ చర్చించింది. జంట జలాశయాలైన శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో కొద్దిపాటి నీరు ఉన్న నేపథ్యంలో జూన్ వరకు జాగ్రత్తగా తాగునీటి అవసరాల కోసం వాడుకునే విషయమై సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది అక్టోబరులో తీసుకున్న నిర్ణయాలు, ప్రస్తుత అవసరాలపై దీర్ఘంగా చర్చించారు. అప్పట్లో ఏపీకి 45, తెలంగాణకు 35 టీఎంసీలు కేటాయించగా, అందులో తమకు మరో 5 టీఎంసీలు మిగులు ఉందనీ, తెలంగాణ అదనంగా 7 టీఎంసీలు వినియోగించుకున్నదని ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు. సాగర్ నుంచి వెంటనే తమకు ఆ 5 టీఎంసీల నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఇందుకు తెలంగాణ సాగునీటి శాఖ అధికారులు స్పందించారు. కృష్ణా జలాల్లో ఏపీ ఎక్కువ మొత్తాన్నే వినియోగించుకుందనీ, అంతా లెక్కలోకి రాలేదని తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్ అన్నారు. ఏపీ వాదనతో విభేదించారు. శ్రీశైలం నుంచి ఏపీ ఎలాంటి అవసరాలకైనా నీరు తీసుకోకుండా చూడా లని కోరారు. సాగర్ దిగువన తమకు తాగునీటికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయనీ, ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాల్సి వస్తున్నదని ఏపీ ఈఎన్సీ తెలిపారు. హైదరాబాద్‌తోపాటు నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల పరిధిలో ఎక్కువ మంది తాగునీటి కోసం సాగర్‌పై ఆధారపడ్డారని తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ జనాభాను పరిగణనలోకి తీసుకుని తాగునీటి కోసం ఎక్కువ మొత్తం కేటాయించాలని డిమాండ్ చేశారు. దీంతో నాగార్జునసాగర్‌లో 500 అడుగులపై ఉన్న 14 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలకు కేటాయిస్తూ కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుంది. మే నెలలో త్రిసభ్య కమిటీ మరోమారు సమావేశం కావాలని నిర్ణయించింది.

# నాలుగేండ్ల చిన్నారిపై వీధి కుక్కల దాడి

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సి పాలిటీ పరిధిలో గత కొద్ది నెలలుగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నా.. పట్టించు కోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మున్సిపాలిటీ పరంగా కొంత చర్యలు తీసుకున్నప్పటికీ తూతూ మంత్రంగానే చేపట్టడం జరిగిందని ప్రజలు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా సిబ్బంది కుక్కలను తీసుకెళ్లినప్పటికీ వాటిని కొంత దూరంలో వదిలి రావడంతో మళ్లీ యధావిధిగా వచ్చాయని స్థానికులు తెలియజేస్తున్నారు. తాజాగా మరో చిన్నారిపై వీధి కుక్క స్వైర విహారంతో దాడి చేయడంతో దుండిగల్ ప్రజలు ఆగ్రహం చెందుతున్నారు.

శుక్రవారం ఉదయం ఆరు బైట ఆడుకుంటున్న నాలుగేండ్ల చిన్నారి అనన్య పై కుక్కలు దాడి చేసీ, తీవ్రంగా గాయరిచాయి. దీంతో పాపను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స చేపిస్తున్నారు. పాపను కరిచిన కొద్ది సేపటికే మరో మహిళ పై దాడి చేసి గాయ పరిచాయి. సదరు మహిళను సైతం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దుండిగల్ మున్సిపాలిటీ



అధికారులు మాత్రం చర్యలు తీసుకోవట్లేరని స్తానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టించుకుని కుక్కల నుంచి చిన్న పిల్లల ప్రాణాలు కాపాడాలని స్థానికులు డిమాండ్ చ్తేస్తున్నారు. విషయం తెలిసిన కమిషనర్ వెంటనే డాగ్స్ టీం సిబ్బందితో కలిసి వెళ్లి బాధిత చిన్నారి కుటుంబాన్ని పరామర్శించారు. వీధి కుక్కల విషయంలో చర్యలు చేపట్టి నివారించాలని కమిషనర్ తెలిపారు.

# బాల రామయ్యకు సూర్యాభిషేకం

లక్నో: అయోధ్యలో కొలువు దీరిన బాల రాముడికి తన కిరణాలతో సూర్యుడే స్వయంగా తిలకం దిద్దాడు. ఈ సూర్య తిలక్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టినప్పుడే శ్రీరామ నవమి నాడు సూర్య కిరణాలు. రామ్ లల్లా విగ్రహం నుదుటి భాగంలో ప్రసరించేటట్లు ఆలయాన్ని నిర్మించారు. త్వరలో శ్రీరామ నవమి రానున్న నేపథ్యంలో బాల రామయ్యకు సూర్యాభిషేకం రిహార్సల్స్‌ను నిర్వహించారు. అది దిగ్విజయంగా జరగడంతో ఆలయ అర్చకులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. సాధారణ రోజుల్లో బాల రాముడికి సూర్యాభిషేకం ఉండదు. సూర్య కిరణాలు ఆయన నుదుటిని తాకవు. అయితే శ్రీరామ నవమి నాడు బాల రామయ్యను దర్శించుకోవడమే కాకుండా ఆయనను స్పృశించే భాగ్యం కూడా సూర్య భగవానుడికి దక్కుతుంది. మనం రెండు బాక్సుల్లో సాధారణ రోజుల్లో రామ్ లల్లా విగ్రహానికి జరిగే సేవలను, శ్రీరామ నవమి లాంటి ప్రత్యేక పర్వ దినాల్లో బాల రామయ్యకు సూర్య తిలకం ప్రసరించే దృశ్యాలు కనువిందు చేశాయి.ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రాబోతోంది. ఆ సందర్భంగా సూర్య భగవానుడి కిరణాలు బాల రామయ్య ఫాల భాగాన్ని తాకుతాయా లేదా అనే అంశంపై అయోధ్య ఆలయ అధికారులు ఇవాళ నిర్వహించిన రిహార్సల్స్ విజయవంతమ య్యాయి. ఇది తమలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించిందని రామ మందిరంలో దర్శన విభాగ ఇన్‌చార్జి గోపాల్ జీ చెప్పారు. ఇక శ్రీరామ నవమి నాడు మధ్యాహ్నం 12 గంటలకు బాల రాముడి నుదుటిని సూర్య కిరణాలు తాకుతాయని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి నాడు రామ్ లల్లా విగ్రహాన్ని సూర్య తిలకంతో అలంకరించేందుకు రూపొందించిన ఒక ప్రత్యేకమైన శాస్త్రీయ వ్యవస్థ. దీనిని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ బెంగళూరు సహకారంతో ఆప్టికా రూపొందించిన ప్రాజెక్ట్. ఖచ్చితమైన లెన్స్‌లు, మిర్రర్‌లతో కూడిన ప్రత్యేకమైన డిజైన్‌ను తీర్చిదిద్దారు.

ఈ మూలకాలు సహజ సూర్యరశ్మిని ఉపయోగించుకుంటాయి. ఈ శుభ సందర్భంలో దానిని దైవిక చిహ్నంగా మారుస్తాయి. ఈ వ్యవస్థ సూర్యకాంతి కిరణాన్ని రామ్ లల్లా నుదుటిపైకి మళ్లిస్తుంది. పూజ్యమైన 'సూర్య తిలకం'ని పూజ్యత వేడుకలకు చిహ్నంగా సృష్టిస్తుంది. మూడు నుండి నాలుగు నిమిషాలు, దాదాపు ఆరు నిమిషాల వరకు ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించవచ్చు.

# రెండేండ్ల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలి

- ఎస్‌సీఈయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని: రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సీఈయూ (సీఐటీయూ)) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ-1 జీడీకే 2వ ఇంక్లైన్‌లో నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమ సమావేశాన్ని ఆర్జీ-1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. సింగరేణిలో గుర్తింపు సంఘాల ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పక్కదారి పట్టించడమేనని అన్నారు. గుర్తింపు పత్రం ఇవ్వకపోయినప్పటికీ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఎర్రజెండానే కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గమని నమ్మిన కార్మికులు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిపిస్తే.. గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంతో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, అనేక రకాలుగా విమర్శలు చేసిన మీరు ఈ రోజు అదే పరిస్థితి ఉన్నా



ప్రశ్నించకపోవడం కార్మికుల హక్కులను తాకట్టు పెట్టడటమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ-1 కార్యదర్శి మెండే శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, కారం సత్తయ్య, పి.శ్రీనివాసరావు, వంగల రాములు, ఏ.శంకరన్న, పి.సమ్మయ్య, కే.కుమార్, భీమానాయక్, జనార్ధన్, టి.శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు మానసిక వ్యక్తిత్వ వికాసం అవసరం

సిటీ: పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో.. మానసిక వ్యక్తిత్వ వికాసం కూడా అంతే అవసరం. కౌమార దశలో పిల్లల్లో లోపించడంతో వచ్చే సమస్యలు వారి భవిష్యత్ ప్రభావం చూపిస్తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కౌమార దశలో ఉండే అమ్మాయిల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది హౌప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్. ఈపిఐక్యూ గ్లోబల్ సొల్యూషన్స్ కంపెనీ సపోర్ట్‌తో ఎంవీఎఫ్ రెసిడెన్షియల్ క్యాంపు చిన్నారుల కోసం స్పెషల్ సెషన్ నిర్వహించింది. ఈపీఐక్యూ కంపెనీ ఇండియా హెడ్ అభరు గార్గ్, సీఎఫ్ఓ విజరు, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, మోటివేషనల్ స్పీకర్ అరుణ్‌తో అవగాహనా సదస్సు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్ టచ్-బ్యాడ్ టచ్, లవ్ అండ్ కేర్, మెన్స్ట్రుల్ హైజీన్, కెరీర్ గైడెన్స్, మెడిటేషన్, క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈపీఐక్యూ సాయంతో దాదాపు 130 మంది అమ్మాయిలకు విలువైన, ఉపయోగకరమైన హైజీన్ కిట్స్ అందించారు. ఈ వేదికగా పిల్లలతో ఇంటరాక్ట్ అయిన ఈపీఐక్యూ యాజమాన్యం.. బాగా చదువుకుంటే అందులోనే అర్హుల వారికి తమ కంపెనీలోనే ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చింది.

# మనువాదాన్ని ఓడిద్దాం..! రాజ్యాంగాన్ని గెలిపిద్దాం..!

- అంబేద్కర్, పూలే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- సీఐటీయూ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు

సంగారెడ్డి: మహనీయులు.. ఏప్రిల్ 6న కార్మికోద్యమ నేత బీటీ రణదివే జయంతి, ఏప్రిల్ 11న సామాజికవేత్త మహాత్మా జ్యోతిబాపూలే జయంతితో పాటు ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని.. ఏప్రిల్ 6 నుంచి 14వ తేదీ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కులమతాలకతీతంగా సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జయరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.మాణిక్యం పాల్గొని మాట్లాడారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల వివక్షను అంతం చేయకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు. పాలకుల విధానాలు కుల వివక్షను పెంచేలా ఉన్నాయని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాద విధానాలతో కార్మిక వర్గానికి తీవ్రం నష్టం వాటిల్లుతోందని, వారి ఐక్యతను దెబ్బతీస్తున్నదని ఆరోపించారు.

నేటికీ కులం పేరుతో అవమానాలు, దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై మనువాదులు దాడి చేస్తున్నారన్నారు. మనువాదాన్ని ఓడించి రాజ్యాంగాన్ని



కాపాడుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్మిక వర్గ హక్కుల కోసం పోరాటం చేస్తూనే సమాజంలో నెలకొన్న దుర్మార్గమైన కుల వివక్షను అంతమొం దించేందుకు సీఐటీయూ కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ భారత దేశంలో మాత్రమే ఉన్నదన్నారు.

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. శ్రమ దోపిడీతోపాటు సామాజిక దోపిడీ కూడా కొనసాగుతున్నదన్నారు. మహనీయులు అంబేద్కర్, పూలే, బీటీ రణదివేల స్ఫూర్తితో కుల వివక్షను కూకటి వేళ్ళతో పెకిలించాలన్నారు. కార్మికవర్గాన్ని ఐక్యం చేస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతూనే, సమాజంలో నెలకొన్న కుల వివక్షను అంతం చేయడంలో భాగంగానే సహపంక్తి భోజనాలను ప్రతియేడు మహనీయుల మానంలో నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సువర్ణ, రాజు, యాదగిరి, నర్సింలు, సుగుణ, నరసమ్మ, యాదయ్య, దత్తు, శోభ, రాజేష్, లక్ష్మణ్ మల్లేశం, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.26 కోట్ల నగదు బదిలీ..
# ఇద్దరు సైబర్ కేటుగాళ్లు అరెస్ట్

హైదరాబాద్: పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని సైబర్ క్రైం డీసీపీ కవిత తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు జనవరిలో కేసు నమోదు చేశామని, నిందితులు నౌషద్, కబీర్ కేరళలో ఉన్నట్లు గుర్తించి..

అక్కడికి వెళ్లి అరెస్టు చేసినట్టు చెప్పారు. కేసు వివరాలను శనివారం ఆమె మీడియాకు వెల్లడించారు. పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో టెలిగ్రామ్ యాప్ ద్వారా బాధితులకు నిందితులు పరిచయమయ్యారు.

"లింక్ షేర్ చేసి.. దానిని క్లిక్ చేయడం ద్వారా బాధితులను టెలిగ్రామ్‌లో యాడ్ చేస్తారు. లైక్ చేయడం, లింక్స్ క్లిక్ చేయడం, అంతర్జాతీయ కంపెనీల రివ్యూలు రాయడం లాంటి టాస్క్‌లు ఇస్తారు. పార్ట్ టైం ఉద్యోగం కావడంతో బాధితులు అందులో చేరారు. జాబ్‌లో చేరిన తర్వాత కొంత నగదు వస్తుంది. పెట్టుబడులు పెట్టించి మరికొంత నగదు తిరిగి ఇస్తారు. వారి మాటలు నమ్మి బాధితులు రూ.9 లక్షలకుపైగా పెట్టుబడులు పెట్టారు. నిందితులు తిరిగి చెల్లింపులు చేయకుండా అకౌంట్ బ్లాక్ చేశారు. ఖాతా స్తంభించి పోయింది కాబట్టి.. నగదు రిలీజ్ అవ్వాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలని చెబుతారు.



వేర్వేరు అకౌంట్లలోకి డబ్బులు జమ చేయిస్తారు. ఇలాంటి 18 బ్యాంకు ఖాతాలను గుర్తించాం. ఇందులో రూ.26 కోట్ల అక్రమ నగదు బదిలీ చేశారని గుర్తించాం" అని డీసీపీ తెలిపారు.

# ఐపీఎల్ టిక్కెట్లు ఖాళీ

హైదరాబాద్, ఏప్రిల్ 12: ప్రస్తుతం ఐపీఎల్ 2024 సీజన్ క్రికెట్ అభిమానులను ఓ రేంజ్ లో అలరిస్తోంది. గత సీజన్ల కంటే ఈ సీజన్ లో హై ఓల్టేజ్ మ్యాచ్ లు వీక్షించేందుకు వేదికానుండటంతో మరింత ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా ధోని, కోహ్లీ, రోహిత్ లాంటి వాళ్లు ఆయా జట్లను వెనుకఉండి లీడ్ చేస్తున్నారు. ఈ స్టార్ ఆటగాళ్ల బ్యాటింగ్ ను చూసేందుకు అభిమానులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

అయితే ఐపీఎల్ మ్యాచ్ ను డైరెక్ట్ చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఉత్సాహంతో ఉన్నప్పటికీ టికెట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవలనే చెన్నై, హైదరాబాద్ ను మ్యాచ్ నుచూసేందుకు అభిమానులు టికెట్ల వెళ్లగా నిరాశగా తిరిగి వచ్చారు. ఆన్ లైన్ లోపెట్టిన టికెట్లు కొద్ది నిమిషాలకే ఖాళీ అవుతండటంతో అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. తాజాగా హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. ఈనెల 25న బెంగళూరు తో ఉప్పల్ స్టేడియం వేదికగా హైదరాబాద్ మ్యాచ్ జరగనుంది. అయితే ఉదయం టికెట్లను విక్రయానికి పెట్టిన పేటీఎం.. ఐదు నిమిషాల్లోనే టికెట్లు అన్నీ సోల్డ్ అవుట్ అయ్యాయి. ప్రతి మ్యాచ్ కు ముందు నిర్వాహకులు ఇదే వైఖరి కొనసాగిస్తున్నారని విమర్శిస్తున్నారు.ఇక టికెట్లు దొరక్కా బ్లాక్ లోనే కొనుక్కుంటున్నారు అధిక డబ్బు కొందరు అభిమానులు. టికెట్ దొరకని అభిమానులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. హెచ్సీఏ కాంప్లిమెంటరీ పాసులు దుర్వినియోగం అవుతున్నాయని, కాంప్లిమెంటరీ పాసులను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని అభిమానులు ఫైర్ అవుతున్నారు.

# ఇజ్రాయెల్ నౌకపై ఇరాన్ దాడి..

దుబాయ్: ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇజ్రాయెల్‌పై దాడి చేస్తామని ఇరాన్ ప్రకటించిడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ బిలియనీర్‌కు చెందిన ఎమ్ఎస్‌సి ఎరిస్ కంటెయినర్ షిప్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద ఇరాన్ నేవీ ఆధీనంలోకి తీసుకుంది. పోర్చుగల్ జెండాతో ప్రయాణిస్తున్న ఈ నౌకలో 25 మంది సిబ్బంది ఉన్నారు.



నౌకను ఇరాన్ తీసుకెళుతున్నట్లు ఇరాన్ నేవీ ప్రకటించింది. నౌక డెక్‌పై ఇరాన్ కమాండోలు కూర్చున్న వీడియో బయటికి వచ్చింది. ఇజ్రాయెల్ బిలియనీర్ వ్యాపారవేత్తకు చెందిన జోడియాక్ మారిటైమ్ గ్రూపు ఈ నౌకను నిర్వహిస్తోంది. హెలికాప్టర్ ద్వారా ఇరాన్‌నేవీ సిబ్బంది నౌకపై దాడి చేసి లోపలికి ప్రవేశించారు. హర్మూజ్ జలసంధివైపు వెళుతుండగా చివరిసారిగా ఎంఎస్‌సి ఎయిరిస్‌ను గుర్తించారు. ఘటన తర్వాత ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి స్పందించారు. ఇరాన్ గార్డ్స్‌ను ఉగ్రవాదులుగా గుర్తించాలని ప్రపంచ దేశాలను కోరారు. ఇరాన్‌లో ప్రస్తుతం క్రిమినల్స్ పాలన కొనసాగుతోందని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి పైరేట్ ఆపరేషన్‌లను ఆ దేశం నిర్వహిస్తోందని ఫైర్ అయ్యారు. హమాస్ లాంటి ఉగ్రవాద సంస్థలకు కూడా ఇరాన్ మద్దతిస్తోందని మండిపడ్డారు. కాగా, ఇటీవల సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడులు జరిపింది. ఈ దాడిలో ఏడుగురు ఇరాన్ ఆర్మీ ఉన్నతాధికారులు మరణించారు. ఘటనతో ఆగ్రహించిన ఇరాన్, ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తామని ప్రకటించింది. దీంతో పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.

